ఈనాడు
కర్నూలు
ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

స్వతంత్రులు సత్తా చాటేనా..!

● ఓట్ల చీలికపై వారి ప్రభావం ఉండేనా?



నంద్యాల, న్యూస్‌టుడే: ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల్లో స్వతంత్రుల పాత్ర ఏమేరకు ఉంటుందన్న దానిపై ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రధాన పార్టీలు రెండూ గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నా మెజార్టీ బొటాబొటి అయితే పర్యవసానం ఏమిటన్నది రాజకీయ విశ్లేషకుల ప్రశ్నగా మారింది. రెండు పార్టీలు మొదట్లో భారీ మెజార్టీ చెప్పుకొన్నా పోలింగ్ కేంద్రాలు, గ్రామాలు, వార్డుల వారీగా పోలింగ్ శాతాన్ని చూసిన తర్వాత కొంత ఆలోచనలో పడ్డారు. అధిక మెజార్టీ అయితే ఫలితం ఏకపక్షంగా (మిగతా 2లో)



ఏకదంతాయా.. భిన్న రూపాయ

వినాయక చవితి సందర్భంగా ఆదిదేవుడైన విఘ్నేశ్వరుడిని పలు విభిన్న రూపాల్లో సేవిస్తూ జిల్లావాసులు తరిస్తున్నారు. విఘ్నాలు తొలగించే స్వామిని వైవిధ్య రూపాల్లో కొలుస్తున్నారు. ఆదోనిలో ఏర్పాటు చేసిన రైతు రక్షక గణపతి పలువురిని ఆకట్టుకుంటున్నాడు. **మరిన్ని చిత్రాలు 11**

అందరివాడికి.. ఆత్మీయ సత్కారం 8, 9



నింగి నుంచి జలధార.. జరజరా నేలను చేర..

నిన్నటి వరకు చినుకు లేక పరితపిస్తున్న కర్నూలు జిల్లాను వరుణదేవుడు ఎట్టకేలకు కరుణించాడు. శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షాలకు పలు చోట్ల వాగులు పొంగాయి. అహోబిలం ప్రాంతంలో కొండకోనల నుంచి జలపాతాలు నేలకు ఉరికి భూమాతను ముద్దాడాయి. గిరులు, తరుల్లోని ఆ ప్రకృతి పరవశాన్ని చూసి మనసులు పులకించిపోతున్నాయి.

పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా..



మాట్లాడుతున్న ఆర్వో ప్రసన్న వెంకటేష్

కర్నూలు సచివాయలం,న్యూస్‌టుడే: ఓట్ల లెక్కింపు విధులను సిబ్బంది పారదర్శకంగా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు ఎస్‌.సత్యనారాయణ అన్నారు. ఈనెల 28న జరగనున్న నంద్యాల ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు సంబంధించి సిబ్బందికి శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరములో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల ఆర్వో, సంయుక్త కలెక్టరు ప్రసన్న వెంకటేష్, డీఆర్వో గంగాధర్‌గౌడ్, ఆర్డీఓలు డి.హుసేన్ సాహెబ్, సీహెచ్ ఓబులేసు, జడ్పీ సీఈఓ బీఆర్ ఈశ్వర్, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు. ఎలాంటి రహస్యానికి తావులేకుండా కంట్రోల్ యూనిట్‌లో నిక్షిప్తమై ఉన్న ఓట్ల లెక్కింపు సమాచారాన్ని ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారిగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి రౌండ్‌లో అభ్యర్థులకు వచ్చిన ఓట్లు రాసిన తర్వాత ఫారం 17 సీలో సంబంధిత ఏజెంట్లతో సంతకాలు తీసుకోవాలన్నారు. 18 రౌండ్లు ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్ హాల్‌లో రిజర్వు సిబ్బందితో కలిపి 20 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్ సూపర్‌వైజర్లు, 20మంది సూక్ష్మపరిశీలకులు ఉంటారన్నారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే సిబ్బంది ముందురోజే నంద్యాల రిటర్నింగ్ అధికారికి రిపోర్ట్ చేసుకోవాలన్నారు. జడ్పీ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి కౌంటింగ్ విధుల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్లుప్తంగా శిక్షణ ఇచ్చారు.



శిక్షణలో పాల్గొన్న కౌంటింగ్ సిబ్బంది

ఓట్ల లెక్కింపునకు మూడంచెల భద్రత

☛ ఉదయం 8 గంటలకు ప్రారంభం...12 గంటలకు ఫలితాల వెల్లడి

☛ ప్రజలకు ఓట్ల లెక్కింపు ఫలితాలను తెలియపరుస్తాం: జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు మూడంచల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి ఎస్‌.సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన 'ఈనాడు-ఈటీవీ'తో ముచ్చటించారు. 28న ఉదయం 8 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ హాల్‌లో కేంద్ర సాయుధ బలగాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రం బయట భద్రతా వలయం, కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో మరో భద్రతా వలయం ఇలా మూడంచల వ్యవస్థ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఓట్ల లెక్కింపునకు మొత్తం 15 టేబుళ్లు ఏర్పాటు చేశామని, అందులో ఒకటి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆ టేబుల్ దగ్గర ఉంటారన్నారు. మిగిలిన 14 టేబుళ్ల దగ్గర ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 18 నుంచి 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుందన్నారు. ఒక్కో రౌండ్ 20 నుంచి 25 నిమిషాల వ్యవధి పడుతుందన్నారు. ఉదయం 8 గంటలకు ఎట్టి పరిస్థితుల్లోనూ లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. ఒక్కో టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్, సహాయకుడు, ఒక సూక్ష్మ పరిశీలకులు ముగ్గురు ఉంటారన్నారు. వీరు 28వ తేదీన ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రం చేరుకోవాలన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ఆర్వో టేబుల్ దగ్గర జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి అభ్యర్థితోపాటు, ఏజెంటును అనుమతిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలో బారికేడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. బారికేడ్ల అవతలి వైపున ఓట్ల లెక్కింపునకు పాసులు ఇచ్చిన వారు ఉండాలన్నారు. కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతించమన్నారు. ఒకవేళ తెచ్చుకున్న వారి నుంచి ఫోన్లను స్వాధీనం చేసుకుని స్విచ్ఆఫ్ చేసి ఒక చోట భద్రపరుస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రం బయట మీడియాకు ఎప్పటికప్పుడు సమాచారమిచ్చేందుకు ఓట్ల లెక్కింపు ఎలక్ట్రానిక్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. నంద్యాల ప్రజలకు ఓట్ల లెక్కింపు వివరాలను ఎప్పటికప్పుడు తెలియపరిచేందుకు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రజలకు ఓట్ల లెక్కింపు వివరాలను తెలియపరుస్తామన్నారు. ఓట్ల లెక్కింపునకు నియమించిన సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు.

ఓట్ల లెక్కింపురోజున నంద్యాల పట్టణంతోపాటు చుట్టుపక్కల మద్యం అమ్మకాలు, కల్లు దుకాణాలను మూసివేయిస్తున్నామన్నారు. కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు.

లెక్కింపు జాగ్రత్తగా నిర్వహించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల లెక్కింపు జాగ్రత్తగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ ఆదేశించారు. లెక్కింపు సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్, ఎస్పీ గోపినాథ్ జెట్టి, రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్‌లతో మాట్లాడారు. ఫలితాల లెక్కింపు ఏర్పాట్ల గురించి అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అతి జాగ్రత్తగా లెక్కింపు నిర్వహించాలని రిటర్నింగ్ అధికారితో చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన నిధులు మరిన్ని ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారు. లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉన్న వారినే అనుమతించాలన్నారు. ఎప్పటి సమాచారం అప్పుడే తెలపాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ... విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామన్నారు. బల్లల వారీగా విధులు నిర్వహించడానికి ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఉప తహసీల్దార్ స్థాయి అధికారులను ఏర్పాటు చేశామని వివరించారు.

స్వతంత్రులు సత్తా చాటేనా..!

(మొదటిపేజీ తరువాయి) ఊహించుకోవచ్చు. కానీ, తాజా అంచనాల మేరకు పట్టణంలో ఒక పార్టీకి, గ్రామాల్లో మరో పార్టీకి మెజార్టీ వస్తుందన్న నేతల అంచనాల నేపథ్యంలో ఇప్పుడు స్వతంత్రులు, ఇతర రిజిష్టర్ చేసిన పార్టీల అభ్యర్థుల ఓట్ల చీలికపైనే దృష్టి సారించారు. మొత్తం పట్టణంలో 1,05,484 ఓట్లు పోల్ కాగా, నంద్యాల మండలంలో 41,512, గోస్పాడు మండలంలో 26,193 ఓట్లు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో 1,73,189 ఓట్లు పోల్ కాగా ఇందులో కీలక పాత్ర పోషించేది పట్టణ ఓటర్లే. స్వతంత్ర అభ్యర్థులు పట్టణంలోనే అధికంగా ప్రచారం నిర్వహించారు. దీంతో ఓటర్లు ఏమాత్రం ప్రభావితమయ్యారో అన్నదానిపై విశ్లేషణ కొనసాగుతోంది. ఇందులో ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్ జాతీయ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు నుంచి ప్రచార పర్వం వరకు దూకుడు పెంచారు. గతంలో కంటే కాంగ్రెస్ పార్టీ ఎక్కువగానే ఓట్లు రాబడుతుందని అంచనాలు ఉన్నాయి. కాంగ్రెస్ కూడగట్టుకునే ఓట్లు ఏ పార్టీకి గండి పడనున్నాయో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర నాయకులు, మాజీ కేంద్ర మంత్రులు ఇక్కడ ప్రచారం చేయడం వల్ల వారి ప్రభావం ఫలితంపైన ఉంటుందా అన్నది ఇప్పుడు తాజా చర్చ. రిజిష్టర్ చేసిన పార్టీల్లో రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి పుల్లయ్య తరపున అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. రాపస ప్రభావం యువత, రైతులు, రాయలసీమవాదులపై ఉంటే అవి ఎవరికి నష్టం అన్నవి మరో ప్రశ్న. ఇక మరో అయిదు పార్టీల అభ్యర్థులు కూడా కాస్తోకూస్తో ఓట్లను చీల్చవచ్చునన్నది అంచనా. స్వతంత్ర అభ్యర్థులు ఆరుగురు పోటీ చేయగా ఎమ్మార్పీఎస్ తరపున నిల్చున్న నరసింహులు మాదిగ కీలకమైన తమ సామాజిక వర్గం ఓట్లను కూడా చీల్చి ఉంటారని, పట్టణంతోపాటు గ్రామాల్లోనూ ఎమ్మార్పీఎస్ ప్రభావం ఏ పార్టీకి నష్టమన్నది రాజకీయ వర్గాల చర్చ. మొత్తమ్మీద ఫలితంపై స్వతంత్రుల పాత్ర ఉంటుందా? లేక నామమాత్రమేనా? అన్నది మరోరోజు గడిస్తే స్పష్టమవనుంది.

దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు సచివాలయం: ఏపీ పారామెడికల్ బోర్డు కార్యదర్శి ఉత్తర్వుల మేరకు 2017-18వ సంవత్సరానికి పారా మెడికల్ కోర్సులకు ఇంటర్ విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు. సెప్టెంబరు 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వైద్య కళాశాలలో రూ.100 రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు www.appmb.org.in వెబ్‌సైట్‌లో లేదా కర్నూలు వైద్య కళాశాలలో లభిస్తాయన్నారు. పారా మెడికల్ కోర్సుల కౌన్సెలింగ్ మొదటి విడత 15-09-2017న, రెండో విడత 22-09-2017న వైద్య కళాశాలలో జరగనుందన్నారు.

మైనార్టీ నిరుద్యోగులకు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ మైనార్టీ వర్గాల వారికి ఉపాధి అవకాశం కల్పించేందుకు డ్రైవింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు మైనార్టీ కార్పొరేషన్ ఈడీ మహమ్మద్ అంజాద్ అలీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ జోనల్ శిక్షణ సంస్థ ద్వారా హెవీ మోటరు వెహికల్, లైట్ మోటర్ వెహికల్, డీజల్ మెకానిక్‌లలో శిక్షణ ఇస్తారని తెలిపారు. హెవీ మోటరు వెహికల్ కోర్సుకు 40 రోజుల వ్యవధి ఉంటుందని, 22-33 ఏళ్ల వయసు ఉండి పదో తరగతి విద్యార్హత కలిగిన ఎల్ఎంఎల్ లైసెన్సు , బ్యాడ్జీ కలిగి ఉండాలన్నారు. లైట్ మోటరు వెహికల్ కోర్సు 25 రోజుల వ్యవధి, 18-33 సంవత్సరాల వయసు ఉండి పదో తరగతి చదివిన వారు అర్హులన్నారు. డీజిల్ మెకానిక్ కోర్సు నాలుగు మాసాలు ఉంటుందని, 18-33 సంవత్సరాల వయసు ఉండి పది పాస్ లేదా ఫెయిల్ అయిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను www.apsmfc.comలో నమోదు చేసుకుని మైనార్టీ కార్యాలయంలో సమర్పించాలని ఈడీ పేర్కొన్నారు. ఇతర వివరాలకు 7331109439, 9160105612 నెంబర్లను సంప్రదించాలన్నారు.

రూ.1.19 కోట్ల నగదు సీజ్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలో పోలీసు, ఎంసీసీ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, సెక్టోరియల్ బృందాలు విస్తృతంగా పని చేశాయి. చెక్‌పోస్టుల్లో 24 గంటల పాటు బృందాలు తనిఖీలు చేశాయి. ఉప ఎన్నిక షెడ్యూల్ వెలువడిన గత నెల 27 నుంచి ఇప్పటి వరకు రూ.1,19,73,020 సీజ్ చేశారు. అందులో రూ.10 లక్షలు మాత్రమే జిల్లా ట్రెజరీలో భద్రపరిచారు. మిగిలినది నంద్యాల సబ్ ట్రెజరీలో జమ చేశారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి తగిన ఆధారాలతో త్రిసభ్య కమిటికి విన్నవిస్తే వాటిని పరిశీలించి నిర్ధారించిన తర్వాత సీజ్ చేసిన నగదును రిలీజ్ చేస్తారు.

పటిష్ట భద్రత మధ్య ఓట్ల లెక్కింపు

☛ వినాయక నిమజ్జనానికి అందరూ సహకరించాలి ☛ ఎస్పీ గోపీనాథ్ జెట్టి వినతి



విలేకర్ల సమావేశంలో పాల్గొన్న ఎస్పీ గోపీనాథ్‌జెట్టి, అదనపు ఎస్పీ, డీఎస్పీలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని, ఇందుకు సహకరించిన అన్ని పార్టీల నేతలు, ప్రజలకు ధన్యావాదాలు తెలుపుతున్నట్లు ఎస్పీ గోపీనాథ్ జెట్టి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఎస్పీ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈనెల 28న నంద్యాలలోని పాలిటెక్నిక్ కళాశాలలో జరిగే ఓట్లలెక్కింపునకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. స్ట్రాంగ్‌రూంకు మూడంచెల భద్రత కల్పించామని నంద్యాల నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పోలీసు పికెట్లు, మొబైల్ పార్టీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఒక అదనపు ఎస్పీ, ఐదుగురు డీఎస్పీలు, 17 మంది సీఐలు, 38 మంది ఎస్సైలు, 74 మంది ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, 260 మంది కానిస్టేబుళ్లు, 20 మంది మహిళా కానిస్టేబుళ్లు, 44 సెక్షన్ల ఏఆర్ పోలీసులు, 10 ప్రత్యేక బృందాలు, ఒక కంపెనీ సీఆర్‌పీఎఫ్ దళం, ఐదు ప్లాటూన్ల ఏపీఎస్పీ పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.


☛ జిల్లాలో వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. అన్ని ప్రాంతాల్లో నిమజ్జనానికి భద్రతకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. ఈనెల 27వతేదీ ఆత్మకూరు, వెలుగోడు, నందికొట్కూరులో, 29న బనగానపల్లె, ఆదోని, నంద్యాల, సెప్టెంబర్ 2న కర్నూలులో నిమజ్జన వేడుకలు జరుగనున్నట్లు చెప్పారు. కర్నూలు 2న బక్రీద్, నిమజ్జనం ఒకేరోజున రావటంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు. విగ్రహాల వద్ద పాయింట్ పుస్తకాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులకు పోలీసులు నిత్యం సూచనలు ఇచ్చి అప్రమత్తం చేస్తున్నారన్నారు. శాంతికమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు ఇచ్చామన్నారు. భక్తులు ఊరేగింపులో ఇతర ప్రార్థనా మందిరాల వద్ద సంయమనం పాటించాలని, విగ్రహ నిర్వాహకులు మద్యం తాగిన వారిని, పిల్లలను దూరంగా ఉంచాలన్నారు. నిమజ్జన కార్యక్రమాల్లో నిఘా పటిష్ట పరిచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇతర ప్రభుత్వ శాఖల సహకారం తీసుకోనున్నామన్నారు. కర్నూలు ప్రజలు ఎప్పటిలాగే కలిసి మెలిసి పండగలు జరుపుకొని సామరస్యాన్ని చాటాలని కోరారు. శాంతి కాపాడేందుకు ప్రజలు పోలీసుల సూచనలను పాటించాలని, నిమజ్జన వేడుకలు భారీ బందోబస్తుతో గట్టి భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీలు షేక్‌షావలి, వెంకటేష్, డీఎస్పీలు రమణమూర్తి, బాబూప్రసాద్, సీఐలు ములకన్న, క్రిష్ణయ్య, డేగల ప్రభాకర్, నాగరాజరావులు పాల్గొన్నారు.




శెట్టివీడు సమీపంలో పొంగిప్రవహిస్తున్న ఎర్రవంక వాగు..



ఆదోనిలో ముంపునకు గురైన మార్కెట్టు



ఎగువ అహోబిలం వద్ద రెండు కొండల మధ్య నుంచి దూకుతున్న జలపాతం



వెల్దుర్తిని కమ్మేసిన కారుమబ్బులు

వర్షాతిరేకం

రెండు రోజులుగా జిల్లా అంతటా వర్షాలు

అవుకులో 20 సెం.మీ, చాగలమర్రిలో 15 సెంటీమీటర్లు

కర్నూలు సచివాలయం, మహానంది, న్యూస్‌టుడే: రెండు రోజులుగా జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. 25 రోజుల్లో కురవని వర్షం రెండు రోజుల్లో కురిసింది. నంద్యాల డివిజన్‌లో రికార్డు స్థాయిలో నమోదయ్యింది. అవుకు మండలంలో అత్యధికంగా 20 సెంటీమీటర్లు నమోదైంది. చాగలమర్రి మండలంలో 15 సెంటీమీటర్ల వర్షం కురిసింది. శనివారం జిల్లాలో మూడు మండలాలు మినహా 51 మండలాల్లో 1327.6 మిమీ వర్షం కురిసింది. జిల్లా సగటున 24.6మిమీ వర్షపాతం నమోదైంది. ఈ వర్షాలకు మహానంది పలు ప్రాంతాల్లో పంటలు, పంట పొలాలు నీట మునిగాయి. అవుకు 200.2, చాగలమర్రి 150.2, ఉయ్యాలవాడ 75.6, మహానంది 74.8, ఆళ్లగడ్డ 63.6, సంజామల 58.6, బండిఆత్మకూరు 54.2, గోస్పాడు 52.6, నంద్యాల 42, దొర్నిపాడు 40.8 మిమీ ఇలా 51 మండలాల్లో వర్షాలు కురిశాయి. జిల్లా సగటున 24.6 మిమీ వర్షపాతం నమోదైంది. ఈ వర్షంతో సాగుచేసిన పంటలకు మేలు చేకూర్చినట్లయింది. తిమ్మాపురం- బుక్కాపురం గ్రామాల మధ్యనున్న పంటపొలాల్లోని మొక్క జొన్న, బొల్లవరం మెట్ట వద్ద ఉన్న వరి పొలం నుంచి భారీగా వరదనీరు ప్రవహిస్తోంది. మహానందిఫారం సమీపంలోని పాలేరువాగుకు నల్లమల అడవిలో నుంచి నీరు ప్రవహించడంతో వాగు ఉద్ధృతికి గురైంది. దీంతో ఒక రోజంతా రాకపోకలు ఆగిపోయాయి. కేవలం 150 అడుగుల దూరం దాటడానికి మహానంది క్షేత్రం నుంచి గుంటూరు గుంతకల్లు రైల్వే మార్గంలోని గాజులపల్లె ఆర్.ఎస్. ప్రకాశంజిల్లా గిద్దలూరుతో పాటు నంద్యాలకు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిలోని బోయిలకుంట్లమెట్ట వరకు చేరుకోవడానికి సుమారు 30 కిలోమీటర్ల దూరం తిరిగి రావాల్సి వచ్చింది. అరటి, మొక్కజొన్న, వరి, పసుపు వంటి పంటలు నీట మునిగాయి. అహోబిలం కొండల్లో జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. పర్యటకుల సందడి పెరిగింది.



నంద్యాలలో చామకాల్వలో చేపల వేట



బొల్లవరంమెట్ట సమీపంలో పొలాల్లో నిండిన పంటకుంటలు



మహానంది సమీపంలోని అరటితోటలో నిలిచిన నీరు



మహానందిఫారం సమీపంలో ఉప్పొంగి పారుతున్న పాలేరు వాగు



వర్షం నీటితో కుందూలో జలకళ



దేవనూరు వద్ద కుందూలోకి వస్తున్న వరదనీరు.

పంట రుణాలపై అవగాహన

కర్నూలు జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: నాబార్డ్ ఆధ్వర్యంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సమావేశ మందిరంలో శనివారం కౌలు రైతుల పంటరుణాలపై అవగాహన కల్పించేందుకు కేడీసీసీబీ మేనేజర్లకు ఒక్కరోజు సదస్సు నిర్వహించారు. నాబార్డ్ డీడీఎం నగేష్ కుమార్ అవగాహన కల్పించారు. జాయింట్ లైబిలిటీ గ్రూప్‌ల ద్వారా కౌలు రైతులకు అన్ని రకాల రుణాలు ఇస్తామన్నారు. ఒక రికొకరు ష్యూరిటీ ఇచ్చుకొని రుణాలు పొందవచ్చన్నారు. పంట రుణాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు అన్ని రకాలు రుణాలను ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. ఒక గ్రూప్‌లో 4 నుంచి 10 మంది సభ్యులు ఉంటారన్నారు. రుణాలు తీసుకునేలా ప్రోత్సహించిన గ్రూప్‌నకు రూ. 2000 ఇస్తామన్నారు. కేడీసీసీబీ సీఈఓ పి. రామాంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ మేనేజర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

నిమజ్జనంపై ప్రత్యేక నిఘా

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణంలో ఆదివారం నిర్వహించతలపెట్టిన వినాయక నిమజ్జనంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఎలాంటి చిన్న సంఘటన చోటు చేసుకున్నా చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సున్నిపెంట సర్కిల్: మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన సున్నిపెంటలో పర్యటించారు. కాకుల కూడలిలో మద్యం దుకాణం వద్దని ఆ ప్రాంత మహిళలు ఇటీవల ఎమ్మెల్యేకు విన్నవించడంతో సంబంధిత యజమానులను కలసి వేరొకచోట ఏర్పాటు చేసుకోవాలని స్పష్టంచేశారు. అంతకుముందు ఆయన స్టోర్ కేంద్రం వద్ద గణేశ్ మండపాన్ని సందర్శించి పూజలు చేశారు.


బండి ఆత్మకూరులో ..


సున్నిపెంట: ఎ1 యూత్ కమిటీ ఆధ్వర్యంలో


సున్నిపెంట మెయిన్‌బజార్‌లో శ్రీలక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కచేరి


శ్రీశైలం: శ్రీగిరికాలనీలో

ఆనంద నందనం

పట్టణాలతో పాటు ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇళ్లలో వినాయకుని ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేశారు. పత్రాలు, పండ్లు నైవేద్యాలు సమర్పించి మంచి జరగాలని వేడుకొన్నారు. చవితి పర్వదినం పురస్కరించుకుని పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో విగ్రహాలను ఆర్భాటంగా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది భిన్నమైన విగ్రహాలను పోటీ పడి నెలకొల్పారు.

-న్యూస్‌టుడే, శ్రీశైలం నియోజకవర్గ బృందం


తిమ్మాపురంలో..


అర్బన్‌కాలనీలో వినాయకుడు


సాయిబాబా నగర్‌లో


మహానంది: నందిపై..


అలంకరణలో బొజ్జగణపయ్య


వెంకటేశ్వర ఆలయం వద్ద


ఆత్మకూరు: గరుడవాహనంపై..


సాయిబాబా నగర్‌లో


భవానీనగర్‌లో.. బాహుబలిగా


ఆత్మకూరు: డాక్టర్ వినాయకుడు


అమ్మవారిశాల వద్ద పూజలు అందుకుంటున్న గణనాథుడు


చౌడేశ్వరీదేవి ఆలయం వద్ద..


శ్రీశైలం ఆనకట్ట వద్ద తొలిసారిగా గణేశ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఏపీ ఎస్పీఎఫ్ సిబ్బంది


ఆత్మకూరులో ప్రత్యేక అలంకరణలో వినాయకుడు

కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం శనివారం ప్రారంభించారు. దేవస్థానం ఈవో భరత్‌గుప్తా సహకారంతో దీన్ని ప్రారంభించామని ప్రిన్సిపల్ హరిబాబు తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పోస్టల్ సూపరింటెండెంటు సుబ్బారావు మాట్లాడుతూ పేదపిల్లలు చదువుకోవడానికి ఇదో ఇతోధికసహాయంగా పేర్కొన్నారు. జూనియర్ కళాశాలలో గత ఏడాది మార్కుల్లో ప్రథమంలో నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాతారెడ్డి, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు, భోజన పథకం అమలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ సుబ్బారావు

ఆదర్శమూర్తి.. మదర్‌థెరిసా

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: ఆదర్శమూర్తి మదర్‌థెరిసా అని ప్రధానాచారిణి ఫర్హానాబేగం అన్నారు. యం.తిమ్మాపురంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం ఆమె జయంతిని పురస్కరించుకొని థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ మానవసేవకు మించింది ఏదీ లేదని పేర్కొన్నారు. సాయం చేయడం మానవతా ధర్మమన్నారు. కాగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు లక్ష్మీఉష, బి.రాజేశ్వరి, జి.కార్తీక్, రమేష్‌లు విజేతలుగా నిలిచారు. వారికి బహుమతులను అందజేశారు.


పూలమాల వేస్తున్న ప్రధానాచారిణి ఫర్హానాబేగం, ఉప ప్రధానాచార్యులు టీఎం దాస్

మహిళలకు ముగ్గుల పోటీలు

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణంలోని పెద్దమ్మగుడి ఆవరణలో శనివారం వినాయకచవితిని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలువురు మహిళలు పాల్గొని పోటాపోటీగా ముగ్గులు వేశారు. గెలుపొందిన ముగ్గురు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర, కాలనీవాసులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

లక్ష్మీరంగా: వివేకం, **రంగమహల్:** జయ జానకి నాయక, **షిర్డీసాయి:** ఫిదా



బి.కోడూరులో గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా జడ్జి ఇంతియాజ్

హామీలే.. పనులేవీ..



రహమ్మత్‌నగర్‌కు వెళ్లే మార్గం చిన్నపాటి వర్షం కురిసిందంటే అరకిలోమీటరు మేర నీళ్లు నిలిచిపోతాయి. ప్రతి వర్షాకాలంలో ప్రజాప్రతినిధులు ఈ ప్రదేశాన్ని పరిశీలించి పరిష్కరిస్తామని ప్రకటించి వెళ్తున్నారు. ఈ వర్షాకాలం ఆరంభంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, అప్పటి ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డిలు పరిశీలించి మురుగు కాల్వలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇలా ప్రకటించి రెండు నెలలు కావస్తున్నా పనులు ప్రారంభం కాలేదు.

నూతనంగా నిర్మించినా.. ఇబ్బందులే

కప్పలకుంటలో సీసీ రహదారి ఉన్నా వర్షం నీళ్లు నిలిచి ఉండటంతో స్థానికులు బిలుకు తరలించుకున్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించటానికి నెల రోజుల క్రితం నూతనంగా సిమెంటు రహదారి నిర్మించారు. నూతనంగా రహదారి నిర్మించినా ప్రయోజనం లేదు. రహదారి నిర్మాణ సమయంలో నిబంధనలు పాటించక పోవటంతో ఎగుడు దిగుడుగా ఉంది. యథావిధిగా నీళ్లు నిలిచి ఉంటున్నాయి. ఈ కారణంగా రహదారి వేసినా ప్రయోజనంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



నిధులు రహదారి పాలు.. ప్రజలు కష్టాలపాలు

★ రూ.లక్షలు వెచ్చించినా.. జలమయమే ★ నిబంధనలు పాటించకే వర్షం నీరు నిల్వ

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటం లేదు. నగర పంచాయతీలో అభివృద్ధి పనులైన రహదారులు, మురుగు కాల్వల నిర్మాణానికి ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తుంది. ఈ నిధులతో చేపడుతున్న పనుల్లో నాణ్యత లోపించటం, నిబంధనల ప్రకారం చేయకపోవటంతో ప్రజలు అవస్థల పాలవుతున్నారు. వర్షాకాలం కావటంతో చిన్నపాటి వర్షానికే రహదారులపై మోకాలు లోతున నీళ్లు నిలిచి ఉంటున్నాయి. ఈ మార్గాల్లో ప్రయాణించాలన్నా, నడవాలన్నా నరకయాతనగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు మిన్నకుండిపోతున్నారు.

నీటి మడుగులా..



నీలితొట్ల వీధిలోని ఈ రహదారిలో మురుగు కాలువ లేదు. గతంలో ఈ రహదారిపై వర్షం నీరు నిలిచి ఉండేది కాదు. నూతనంగా రెండు సిమెంటు రహదారులు నిర్మించారు. ఈ రహదారుల నిర్మాణం వల్ల పాత రహదారిపై నీళ్లు నిలిచి ఉన్నాయి. ఇక్కడ నీరు వెళ్లటానికి మార్గమే లేదు. ఇళ్ల నడుమ నీళ్లు నిలిచి ఉన్నాయి. ఇంటి నుంచి కాలు బయట పెట్టాలన్నా నీళ్లలో దిగాల్సి వస్తుంది. వర్షం నీటి సమస్యను ఎవరికి విన్నవించినా ప్రయోజనంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎత్తుగా ఉండటంతో

వీరభద్ర థియేటరు రెండవ వరుసలో రహదారి నిర్మించినప్పటి నుంచి ఇదే దుస్థితి. రహదారి రెండువైపులా ప్రారంభంలో ఎత్తుగా ఉండటంతో వర్షం నీళ్లన్నీ మధ్యలోకి చేరి నిలిచి ఉంటున్నాయి. ఈ నీటిని తొలగించటానికి ఏ మార్గమూ లేదు. నీటిని తొలగించటానికి గతంలో ప్రయత్నాలు చేసినా విఫలమవుతూనే ఉన్నాయి. తేలికపాటి వర్షానికే రహదారిపై నీళ్లు నిలిచాయి. నిబంధనల ప్రకారం రహదారి నిర్మాణం చేపట్టి ఉంటే వర్షం నీళ్లు నిలిచేవి కాదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవటంతో ప్రజలు దోమల బారిన పడుతున్నారు.



లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

బి.కోడూరు (బండి ఆత్మకూరు), న్యూస్‌టుడే: లోక్‌అదాలత్‌ను ఆశ్రయించడం ద్వారా ఇరు వర్గాలకు సత్వర న్యాయం లభిస్తుందని జిల్లా జడ్జి ఇంతియాజ్ తెలిపారు. శనివారం బండి ఆత్మకూరు మండలంలోని బి.కోడూరు గ్రామంలో ఆయన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కోర్టులు ఎప్పుడూ అండగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచి భరతం సులోచనమ్మ, లోక్ అదాలత్ జడ్జి నాగేశ్వరరావు, డీఎస్పీ బాబాఫక్రుద్దీన్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాంచంద్రారెడ్డి, ఎస్ఐ విష్ణునారాయణ తదితరులు పాల్గొన్నారు.

అత్యంత విస్తారమైన సంప్రదాయం.. గణపతి తత్వం

మహానంది, న్యూస్‌టుడే: అత్యంత విస్తారమైన సంప్రదాయం గణపతి తత్వమని సదానందస్వామి అన్నారు. మహానంది మండలం బుక్కాపురంలోని సదానందాశ్రమంలో వినాయకచవితి సందర్భంగా భక్తులకు భగవత్ తత్వాన్ని బోధించారు. ఈ క్రమంలో ఆయన ఉపన్యసిస్తూ ఒక కార్యానికి ఐశ్వర్యం, దాని ఫలమైన సిద్ధిమాత్రమేనన్నారు. సిద్ధికోసమే ఏపనైనా కార్యానికి ఆటంకాల్ని తొలగించే సిద్ధి-గణేశ శక్తి అన్నారు. ఆనందం, జ్ఞానం, ఐశ్వర్యం, బలం ఈ నాలుగు తత్వాల ఈశ్వరతత్వమే గణపతి స్వరూపంగా అభివర్ణించారు.

విద్యార్థులపై ప్రభుత్వం చిన్నచూపు

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తోందని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు అన్నారు. స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లయిందని విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. స్థానిక ప్రభుత్వ వసతి గృహాల్లో దోమలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే వివిధ రకాల జ్వరాలతో బాధపడుతున్నారన్నారు. వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్, వెంకటేష్, సాయి, మధు, దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి పోటెత్తిన వరదనీరు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం ఉదయం కురిసిన వర్షంతో వరదనీరు ఆలయ క్యూకాంప్లెక్స్, వీధుల్లో ఏరులై పారింది. బురదతో కూడిన వరదనీటిని దాటేందుకు భక్తులు ఇబ్బంది పడ్డారు. వర్షం నీరు వెళ్లడానికి సరైన కాల్వలు లేకపోవడంతో రోడ్లపైకి చేరడం అసౌకర్యంగా మారింది.



జలమయమైన వీధి

నందిపల్లెలో వినాయకచవితి పోటీల జోరు

నందిపల్లె (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండలం నందిపల్లె గ్రామంలో గ్రామపెద్దల ఆధ్వర్యాన శనివారం వినాయకచవితి పర్వదినోత్సవాలను పురస్కరించుకొని పలురకాల పోటీలు నిర్వహించారు. ఇందులో ముగ్గుల పోటీల్లో వెంకటేశ్వరి, తేజ, రాములమ్మ, నిదానంగా నడిపే ద్విచక్రవాహనం పోటీల్లో శ్రీనాథ్, తాడుకు అరటిపండుకట్టగా సైకిల్‌పై వచ్చిన వ్యక్తి నోటితో అందుకోవడం పోటీల్లో సురేంద్రలు విజేతలుగా నిలిచారు. వీరికి వస్తువులు, నగదును గ్రామపెద్దలు బహుమతులు అందజేసి అభినందించారు.

పర్యావరణాన్ని కాపాడదాం

సంతజూటూరు (బండి ఆత్మకూరు), న్యూస్‌టుడే: పర్యావరణాన్ని కాపాడడానికి అందరూ సహకరించాలని అటవీ క్షేత్రాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం వనం మనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని సంతజూటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. ఉచితంగా మొక్కలు సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



← సంతజూటూరు పాఠశాలలో మొక్క నాటుతున్న అటవీ క్షేత్రాధికారి ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు



సంతజూటూరులో కూలిన మట్టిమిద్దె

మట్టిమిద్దె కూలి మహిళకు గాయాలు

సంతజూటూరు (బండి ఆత్మకూరు), న్యూస్‌టుడే: మండలంలోని సంతజూటూరు గ్రామంలో శుక్రవారం మట్టిమిద్దె కూలి జయంతికి తీవ్ర గాయాలయ్యాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మట్టిమిద్దె పూర్తిగా తడిసిపోయింది. ఈ క్రమంలో శుక్రవారం అకస్మాత్తుగా దంతెలు పెలపెలమంటూ విరిగాయి. తప్పించుకునే ప్రయత్నం చేసినా ఆమెపై మట్టి, రాళ్లు పడడంతో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో..!

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలో బురదనీటితో నిండి ఉన్న ఈ రహదారి కరివేన సత్రం వెనక వైపు ఉంది. భూగర్భ మురుగునీటి వ్యవస్థ పనుల్లో భాగంగా రెండేళ్ల క్రితం ఇక్కడ ఉన్న తారు రోడ్డును తవ్వేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తారురోడ్డు కొత్తగా నిర్మించలేదు. వర్షం వచ్చినప్పుడల్లా చెరువును తలపిస్తుంటుంది. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేవారికి, వీవీఐపీ కాటేజీల వైపు వెళ్లే వారికి గుంతగా మారిన ఈ రహదారి తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. వర్షం నీరు కుంటగా మారడంతో గత్యంతరం లేక ఆ పక్కనే ఉన్న కాల్వగోడపై స్థానికులు నడిచి వెళుతున్నారు. భక్తులు, స్థానికుల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం అధికారులు తారురోడ్డు సత్వరం నిర్మించాల్సిన అవసరం ఉంది.



వర్షం నీటితో కుంటను తలపిస్తున్న వీధి రహదారి

THE EENADU CLASSIFIEDS WAY

REAL ESTATE



HOUSE FOR SALE

కర్నూలు to నంద్యాల రోడ్డుకు 2.75 సెంట్లలో తక్కువ రేటులో ఇండిపెండెంట్ హౌస్ కట్టించి ఇవ్వబడును. ఓపెన్ ప్లాటు కలవు. సంప్ర॥ 96669 91844, 94900 12607.

కర్నూలు కొత్తబస్టాండ్ నుండి 2 KM దూరంలో కోడుమూరు రోడ్డుకు ఆనుకొని 4 సెంట్లలో తక్కువ రేటులో ఇండిపెండెంట్ హౌస్ కట్టించి ఇవ్వబడును. ఓపెన్ ప్లాటు కలవు. సంప్ర॥ 96669 91844, 94900 12607.

చెన్నమ్మ సర్కిల్ నుండి 3 కి.మీ. దూరంలో 16.99 లక్షలకే ఇళ్లు కలవు. 30x40 సైజులలో కలవు. 2.50 సెంట్ల ప్లాట్లు 1.75 లక్షలకే కన్వర్షన్‌తో కలవు. సంప్ర: 91605 19608, 98857 96543.

PLOT FOR SALE

ఎమ్మిగనూరు శిల్పటౌన్‌షిప్ నందు అయ్యప్పస్వామి గుడి దగ్గర 50 అడుగుల రోడ్ ఆనుకొని ఉన్న కార్నర్ రెండు ప్లాట్లు దక్షిణం 50 అడుగుల రోడ్, పడమర 33 అడుగుల రోడ్ గల ప్లాటు, మున్సిపల్ Approval కల్గి Clear Title ప్లాట్లు అమ్మకానికి కలవు. ప్లాట్ సైజు దక్షిణం - ఉత్తరం 44 అడుగులు, తూర్పు - పడమర 60 అడుగులు సంప్ర: సెల్: 94406 04056.

FLAT FOR SALE

KNL Near Nandyal Checkpost 3 BHK Deluxe Flats with wood works, car parking with all aminities. Total 2nd Floor, 6th Flat's, Opp. Good Shephered School, MS9 Sravani Heights. 99892 42603, 97013 34428.

శ్రీ సాయిబాబా అపార్ట్‌మెంట్స్ కేవలం 7 లక్షలకే & 8.5 లక్షలకే సింగిల్ బెడ్‌రూమ్ Flats. కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ వెనుక, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. లోన్ సౌకర్యం. ✆ 93934 84865.

SHOP FOR SALE

Birla Compound Shop No: 26, G floor and Plot for sale. Laxmi Nagar, Near Trinity Church. Cont: 94400 92882, 98497 17847.

LEASE / RENT

బళ్లారి చౌరస్తా, దుర్గ హోటల్ ప్రక్కన, చాలాపెద్ద బిల్డింగ్ 4 ఫ్లోర్స్‌లు, 20 వేలు sq, 32 లాడ్జి రూములు లీజ్‌కు ఇవ్వబడును. హాస్పిటల్, విద్యా సంస్థలు, హాస్టల్స్‌కు, గ్రౌండ్ ఫ్లోర్స్ బ్యాంకులకు అనుకూలం. సంప్ర: 94402 93353, 94405 92252.

A/c రెస్టారెంటు Fully ఫర్నీష్డ్, బేకరి మరియు తయారి మిషన్స్‌తో కలవు. రాజ్ విహార్ సెంటర్, పాత R.T.C డిపో, కర్నూలు. సంప్రదించండి. ✆ 86860 37755.



BUSINESS SERVICES

BUSINESS OFFER

పేపర్ ప్లేట్, పేపర్ గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టు ద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ఎవరికైన బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 99511 33331, భీమవరం.

EDUCATION

COACHING CENTRES

ఆర్మీలో ఉద్యోగాలు: సోల్జర్ ట్రేడ్‌మెన్, నర్సింగ్ అసిస్టెంట్, క్లర్క్ ఉద్యోగాలు కలవు. అర్హత: 10th/ఇంటర్, వయస్సు: 18-23, ఎత్తు: 165-168. హాస్టల్ + జిమ్. స్టార్ కోచింగ్ సెంటర్, నంద్యాల. సెల్: 87908 44959.

TOLET

సంతోష్‌నగర్‌లో II లైన్, మెయిన్ రోడ్డు, చాలాపెద్ద బిల్డింగ్, 5 ఫ్లోర్స్. కాలేజి, స్కూల్స్, బ్యాంకు, ఆఫీసులకు అనుకూలమైనది. 10,000 sft. Ug ✆ 94402 92960, 77029 66308.

నంద్యాల, సంజీవనగర్ మెయిన్ రోడ్డు ఆఫీసు, షాపులకు 2500 Sft. కలదు. సగం అయిన ఇవ్వగలము. Cell: 94905 53338, 73864 66747.

JOBS

Wanted Data Entry Operators with good pay-out, Less work Load (Full time) Male or Female. Cont: 90520 42459, 91777 58222.

Wanted B.Pharma or D.Pharma Graduates to work as a Full time Pharmacist in our Pharmacy. Cont: 77991 70419.

KGR డెవలపర్స్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/-లు మరియు ఇన్సెంటివ్స్ కలవు. Cell: 93918 50683, కొత్తబస్టాండు దగ్గర, కర్నూలు.

T.J.మాల్ నందు ప్రారంభించిన గార్మెంట్స్ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు లేడీ టైలర్స్, జెంట్స్ టైలర్స్, కటింగ్ మాస్టరు, హెల్పర్లు కావలెను. ✆ 99515 97247, 82476 17139.

నంద్యాల టెక్స్‌టైల్స్ షోరూము నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్ గర్ల్స్ కావలెను. బాలాజి కాంప్లెక్స్, సంప్రదించండి. ✆ 94405 51837, 80748 36298.

కర్నూలులో నూతనముగా ప్రారంభం కానున్న లేడీస్ రెడీమేడ్ షోరూం నందు ఉత్సాహవంతులైన సేల్స్‌మెన్స్, హెల్పర్లు కావలెను. సంప్ర॥ 91601 72365, 81218 78129.

MARKETING / SALES

ప్రముఖ Bluestar A/C. కంపెనీ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ. న్యూకూల్ కేర్ ఎయిర్ కండీషన్. Cont: 98488 91934, 08518 - 220055.

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

BUSINESS SERVICES

GST సువిధ కేంద్రాలు భారత ప్రభుత్వంచే ఏర్పాటు చేయుటకు బిజినెస్ ప్రొవైడర్లు కావలెను. ఔత్సాహిక వ్యాపారులకు మరియు నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం. సంప్ర: 80997 71511, 94941 94102.

సోనామసూరి బియ్యం (Long Grain) పారాబాయల్డ్ -5% నూకలు - నెలకు 600 టన్నులు 6 నెలలోగా సప్లై చేయగలవారు సంప్రదించండి. E-mail: panarolls@gmail.com

మీ వెబ్ డిజైనింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ట్రాన్స్‌లేషన్, డాటా ప్రాసెసింగ్ యొక్క అన్ని అవసరాలకు సంప్రదించండి. సహాయ్, గాంధీనగర్, కర్నూలు. ✆ 90304 16059.

PRINTING SERVICES

మల్టీకలర్‌లో మీ వినాయకుడి ఫొటోతో T.Shirtపై ప్రింటింగ్ చేయబడును. మావద్ద టీమగ్, కీచైన్స్, టైల్స్, పిల్లోస్‌పై కూడా ప్రింటింగ్ చేయబడును. Ph: 92474 91720.

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

FOR SALE

SALE/LEASE

Full Fledged, Profit Making 50 Bedded Spacious Hospital with Modern Operation Theatres, Special Rooms and Spacious General Wards. Situated in Prime Locality, Kurnool Town, Kurnool (Dist), Andhra Pradesh. Available for Sale/Lease. Interested Parties may send their particulars Box No. 716, C/o. EENADU, Munagalapadu (V), Kurnool (Dt.), Andhra Pradesh.

BUSINESS OFFER

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

మోను క్యాండిల్స్ నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. ✆ 90595 81265.

రాజు క్యాండిల్స్, క్రిష్ణానగర్, కర్నూలు. మీ ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 300-600 వరకు సంపాదించే అవకాశం అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. 81427 28331.

మోను క్యాండిల్స్ నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. ✆ 90595 81265.

GST సువిధ కేంద్రాలు: భారత ప్రభుత్వంచే నిర్వహించబడుచున్న GST సువిధ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు బిజినెస్ ప్రొవైడర్లు కావలెను. @ 96662 91198, 96662 91168.

EDUCATION

మా వద్ద అన్ని రకముల స్కూల్ యూనిఫారమ్స్ హోల్‌సేల్ రేట్లకే లభించును. డోర్ డెలివరి మా ప్రత్యేకత. సంప్ర॥ స్వాతి శిల్క్‌హౌస్, నెహ్రూరోడ్, కర్నూలు ✆ 81218 62725, 98498 46562.

ఆది I.T.I. పెద్దపాడు, కర్నూలు 2017 - 18 సం॥గాను ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, సివిల్ ట్రేడుల యందు అడ్మిషన్ కొరకై సంప్ర: 99482 68565, 95734 84244. చివరి తేది: 30-08-2017.

SPOKEN ENGLISH

ఈజీ టెక్నిక్స్‌తో తక్కువ సమయంలో తక్కువ ఫీజుతో ఖచ్చితంగా Eng. మాట్లాడండి. స్పోకెన్ స్కిల్స్, Comm. స్కిల్స్, ESZE'S స్పోకెన్ ఇంగ్లీష్ Since 1992, కర్నూలు. 92469 21249.

COACHING CENTRES

25 సం॥ అనుభవంగల అధ్యాపకులచే నవోదయ/ సైనిక్ స్కూల్/ గురుకుల కోచింగ్. సిద్ధార్థ స్కూల్, నరసింహారెడ్డి నగర్, కర్నూలు. 96037 35935, 98855 77742.

ఈనాడు క్లాసిఫైడ్స్ ఖర్చు తక్కువ స్పందన ఎక్కువ

HOME TUTIONS

Home Tuitions for Intermediate Physics/ Chemistry (NEET/ IIT/ EAM-CET/IPE, 15 years Exp. Faculty. 94917 26879, 80746 15469.

DISTANCE EDUCATION

University Admissions For BA Bcom Bsc MA Mcom Msc MBA MCA Maw Blisc Mlisc Ct: 9603937005.

PROFESSIONAL SERVIES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

ప్రముఖ జ్యోతిష్యులు గుంటూరు శర్మ గారిచే ఉద్యోగ, వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలకు మీ ఇంటివద్దే పరిష్కారం. సమస్య ఉన్నవారికే మాత్రమే. సంప్ర॥ 96188 53326.

PAYING GUEST

GENTS HOSTEL

ప్రసన్న బాయ్స్ హాస్టల్ నందు రుచికరమైన భోజనం, చక్కటి హాస్టల్ వసతికలదు. అడ్రస్: N.రెవిన్యూ కాలనీ, రోడ్ నెం: 4, ఐస్‌బర్గ్ ప్రక్క సందులో, కర్నూలు. ✆ 85550 59331, 94400 51336.

మిగతా క్లాసిఫైడ్స్ 7వ పేజీలో



A Special Feature on ఆరోగ్యమే మహాభాగ్యం

డా॥ కె.చంద్రమౌళీరెడ్డి, M.D.GEN, MED, IDCCM. జనరల్ ఫిజీషియన్ & ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ మెడిసిన్ ఉ॥ 10-00 AM to 2-00 PM కు, సా॥ 5-00 PM to 9 PM సంప్ర॥ శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 230794.

AYURVEDIC

డా॥ దండె శివకుమార్, M.D. ప్రొఫెసర్, కీళ్లు, నడుము నొప్పి, DVT సొరియాసిస్, ఫుట్ అల్సర్, లిచ్ థెరపి చికిత్స, ధన్వంతరి పంచకర్మ ఫిజియోథెరపి వైద్యశాల, కల్లూరు రోడ్, కర్నూలు. Ph: 99852 45744.

యోగఋషి బాబారాందేవ్ ఆశీర్వాదంతో అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వే చికిత్స అందించబడును. డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం. సంప్ర: పతాంజలి చికిత్సాలయం, పాత కంట్రోల్‌రూమ్ దగ్గర, కోట్లసర్కిల్, హర్యాన జిలేబి సెంటర్‌పైన, కర్నూలు. 98856 22516, 226641.

Dr. G.అమర్‌నాథ్, M.D., సమాటిక, చర్మవ్యాధులు, పైల్స్, సోరియాసిస్ మొ॥ వ్యాధులకు శ్రీ వెంకటసాయి ఆయుర్వేదిక్ & పంచకర్మ హాస్పిటల్, V.R.కాలనీ, కర్నూలు. 94408 50025.

సంతానలేమి, బొల్లి, సొరియాసిస్, పసిరికలు, కిడ్నీలో రాళ్లు, మోకాళ్లు, నడుము నొప్పులు, స్త్రీ, పురుష సెక్స్ సమస్యల చక్కటి పరిష్కారానికై సంప్ర॥ లక్ష్మీనారాయణ ఆయుర్వేద నిలయం, Opp. స్పెన్సర్ సూపర్ మార్కెట్, కర్నూలు. Ph: 94409 73455.

WEIGHT LOSS CENTERS

ఆకృతి స్లిమింగ్ & కాస్మోటిక్ క్లినిక్. నాన్ సర్జికల్ లైపో సెక్షన్ ద్వారా హెల్తీ వెయిట్‌లాస్, స్కిన్, హెయిర్, బాడీ థెరపి టమ్మి, టక్ మరియు ఫిజియోథెరపి సౌకర్యం, ప్రకాష్‌నగర్, కర్నూలు. ✆ 73060 60622/11.

CHILDREN & SKIN SPECIALIST

డా॥ N.శ్రీనివాసులురెడ్డి, M.D., DCH చిన్నపిల్లల & చర్మవ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp: బాలాజీ నర్సింగ్ హోమ్, N.R.Peta, కర్నూలు. ఫోన్: 08518 225031, సెల్: 98491 46647.

ORTHOPEDIC

డా॥ M.రాజేష్‌కుమార్, MS, Ortho ఫెల్లోషిప్ ఇన్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ (సన్‌షైన్ హాస్పిటల్స్ Hyd) విజయ డయోగ్నోస్టిక్స్ దగ్గర, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. E.H.S కేసులకు చికిత్స. Cont: 99492 47168.

NUERO

డా॥ హరి న్యూరోమైండ్ క్లినిక్, మానసిక ఒత్తిడి, దిగులు, భయం, అనుమానం, మద్యపానం మానుటకు మొ॥నవి. డా॥ హరిప్రసాద్ (10 AM-3 PM) డా॥ S.జీవన (6 PM-9 PM) బుధవారపేట, కర్నూలు. ✆ 88860 77788.

INFERTILITY

డా॥ బి.టి.సీత టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్, రాధాకృష్ణన్ హాస్పిటల్స్, ప్రకాష్ నగర్, కర్నూలు నందు సంతానం లేనివారికి IUI, IVF, ICSI, Vitrification ఆధునిక పద్ధతిలో చికిత్స. సెల్: 94402 59748.

ACUPUNCTURE

డా॥ సయ్యద్ సర్ఫరాజ్, MD (ACU), BPT DAMS అన్ని కీళ్లనొప్పులు, ఆస్తమా, తలనొప్పి, గ్యాస్ ప్రాబ్లమ్ మొ॥ వ్యాధులకు చికిత్స. opp: రైల్వే స్టేషన్, మసీదు, N.R.నగర్, True Care హెల్త్ క్లినిక్, కర్నూలు. ✆ 99666 47847.

HOMEOPATHY

డా॥ శ్రీనివాసులు, M.D., ఆస్తమా, అలర్జీ, పైల్స్, ఫిస్టులా, స్పాండిలైటిస్, మైగ్రేన్, కిడ్నీ స్టోన్స్, సెక్స్ సమస్యలు. జన్యాస్ హోమియో కేర్, నంద్యాల రోడ్డు, కర్నూలు. 99892 46569.

EYE

కంప్యూటర్‌తో కంటి చికిత్స డా॥ పి.వెంకటేశ్వర్లు, M.S., ప్రభుత్వ కంటి వైద్యులు ఇంటి దగ్గర, బిర్లా గుడి, లక్ష్మీనగర్ 4 to 6 వరకు & నవజ్యోతి ఐ క్లినిక్, గాంధీనగర్, కర్నూలు. 6 to 9 ✆ 248987.

GASTROENTEROLOGY

డా॥ M.D.జిలాని, M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం. మొ॥ ★ డా॥ ఫెహమీనా. M.D. గర్భిణీ & స్త్రీవ్యాధి నిపుణులు. KGN హాస్పిటల్, KVR గార్డెన్, కర్నూలు. ★ హెల్త్‌కార్డ్ సౌకర్యం కలదు. 94417 64542.

SKIN

డా॥ వై.వెంకటసుబ్బయ్య, M.D. D.D. చర్మ, సుఖ మరియు కుష్ఠ వైద్యనిపుణులు సంప్ర: చక్రి మెడికల్స్, SBI బ్యాంక్ ప్రక్కన, విశ్వభారతి లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 08518 - 232999, 94923 93693.

డా॥ ఎస్.కొండారెడ్డి, M.D. D.D. చర్మవ్యాధుల నిపుణులు, ప్రొఫెసర్ (Retd) క్లినిక్: అపోలో ల్యాబ్ దగ్గర, 3వ లైను, ఎన్.ఆర్.పేట, కర్నూలు. చర్మవ్యాధులు, HIV/ఎయిడ్స్, సుఖవ్యాధులు, సెక్స్ సమస్యలు ప్రత్యేకముగా చూడబడును. 08518 - 228666, 89787 66142.

GYNOCOLOGY

డా॥ కె.అరవింద, M.B.B.S., DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణులు సా॥ 5 PM to 9.00 PM వరకు సంప్ర: శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయిత్రి ఎస్టేట్, కర్నూలు. Cell: 88970 87874, 230794.

THYROID

డా॥ పి.శ్రీనివాసులు, MDDM [PGI చండీగర్] రాయలసీమలో సీనియర్ [ప్రొఫెసర్], ఎండోక్రైనాలజిస్ట్ & షుగర్ వ్యాధి నిపుణులు వంశీ డయాబెటిక్ ఎండోక్రైన్ & మెటర్నిటీ సెంటర్, కర్నూలు. 229922, 234567.

డా॥ పి.రాధారాణి, M.D., D.M. ఎండోక్రైనాలజి & షుగర్ వ్యాధి నిపుణులు. శ్రీ సాయిరాం ఎండోక్రైన్ డయాబెటిక్ సెంటర్, రెయిన్‌బో హాస్పిటల్ లైన్, N.R.పేట, కర్నూలు. ప్రతినెల 2వ ఆదివారం షుగర్ టెస్ట్ ఉచితంగా చేయబడును. ✆ 90528 28519.

ORTHOPEDIC

Dr. NTR వైద్య సేవ- ఆరోగ్యశ్రీ (EHS) ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా శ్రీ విజయదుర్గా ఆర్థోపెడిక్ సెంటర్, డా॥ నాగశేషయ్య గారి ఆధ్వర్యంలో అన్ని రకముల విరిగిన ఎముకలకు చికిత్స మరియు అన్ని రకముల ఆపరేషన్లు ఉచితంగా చేయబడును. అడ్రసు: బుధవారపేట, కర్నూలు. ఫోన్: 08518-277265, 98480 24663.

HAIR CARE

డా॥ యం.సుబ్రమణ్యస్వామి, M.D., బట్టతలకు రోబోటిక్, FUE Techniqus ద్వారా Hair Transplant చేయబడును. తెల్ల మచ్చలు నయం చేయబడును. Cont: బిర్లాగేట్, కర్నూలు. ✆ 98662 37227, 275507.

CLASSIFIEDS



హయత్‌నగర్ మం॥లో &వనస్థలిపురం నందు ప్లాట్లు కొనబడును. శ్రీదేవిక రియల్ఎస్టేట్స్, కుంట్లూరుto నాగోల్‌రోడ్, హయత్‌నగర్. తంగిరాల చంటి. ✆ 9393568043, 9951879117.

కర్నూలుకి సమీపంలో 30X40 వాయిదాల పద్ధతిలో ఓపన్ ప్లాట్స్ కలవు. గుత్తి పెట్రోల్ బంకు నుండి 3KMలో 33X40 2BHK ఇల్లు కలవు. క్రిష్ణమూర్తి: 95330 49765.

FLAT FOR SALE

2BHK & 3BHK Independent Deluxe Flats at A-Camp and Near Birla Guest House, Kurnool. 97040 57639, 73865 13577.

కర్నూలు సుంకేసుల రోడ్‌లో గల గాంధీటవర్స్ A.బ్లాక్‌లో 504 ఫ్లాట్ (1600 S.Ft.) కారు పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. సంప్ర: 97030 99999.

కర్నూలు V.R. కాలనీ మెయిన్ రోడ్‌లో V.C. ఎన్‌క్లేవ్ నందు Flat No. 203, 2nd ఫ్లోర్ 2 BHK, 985 Sft. ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 94409 71036.

కర్నూలు V.R.కాలనీ రోడ్ నెం. 8, సాయి మై హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్ నెం. 103 (1st ఫ్లోర్) 1195 Sft. కప్‌బోర్డ్స్, POP, కారు పార్కింగ్‌తో సహా అమ్మకానికి కలదు. సంప్ర:- 78934 83647.

Ready to occupy 2 BHK Apartment Rs. 19.50 Lakhs onwards, లక్ష్మీ వయోల లక్ష్మీగార్డెన్ నందు, జోహరాపురం రోడ్డు, కర్నూలు. సెల్: 94905 46099.

HOUSE FOR SALE

కర్నూలు, A-Camp, చాణక్యపురి కాలనీ నందు 1800 sft గల Ground & Ist floor బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Cell No: 94937 18122.

రోహిణి ఇన్‌ఫ్రావారి "కల్పవృక్షం" లక్ష్మీపురం బస్టాపు దగ్గర N.H-44 ఆనుకొని ఇండిపెండెంట్ హౌసెస్, 23.99 లక్షలు మాత్రమే. కేవలం 1.99 లక్షలు చెల్లించి ఇల్లు సొంతం చేసుకోండి బ్యాంక్‌లోన్. అనూష: 91600 38988.

రోహిణి ఇన్‌ఫ్రావారి శ్రీ విష్ణునివాస్‌లో 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ 30x45 సైజ్, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజి ప్రక్కన, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. 91600 38988.

కర్నూలు-కోడుమూరు రోడ్డు కొత్తబస్టాండ్‌కు కేవలం 2 కి.మీ. St. క్లారెంట్ స్కూల్ వెనుక 3 సెంట్లు (33x40) 2 BHK హౌస్ కట్టించబడును. మంచినీటి సౌకర్యం, గెటెడ్ కమ్యూనిటీ, బ్యాంకు లోన్ కలదు. ✆ 94937 32215.

LAND FOR SALE

Agricultural Land 240/120/or 30 Acres for Sale. 24KM from Gudur, Chennai Highway, Nellore Dist. Clear Title Canal Irrigation. Now Excellent Location. No Labour Problem Good Value For Investment. 9948042212.

ఓర్వకల్లు గ్రామంలో ఇళ్లు & కళ్లాలకు ఆనుకొని 10 ఎకరాలు ఉన్న భూమి అమ్మబడును. సంప్ర: 99896 42433.

నందికొట్కూరు రభాని గోడౌను దగ్గర 4 ఎకరముల పొలము 3 బోర్లు, అన్ని వసతులతో డైరి ఫామ్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 79899 47789, 95814 48449.

PLOT FOR SALE

హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, తారమతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

నంద్యాల రోడ్డు నారాయణ కాలేజీ ప్రక్కన, రాగమయూరి నందు ఫేస్-3, రోడ్డు నెం: 25, ప్లాటు నెం: 256, 257 Each: 2.75 సెంట్లు ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 85228 79746, 99665 92786.

కర్నూలు నడిబొడ్డులో చెన్నమ్మ సర్కిల్ హైవేకు దగ్గరలో 40 అడుగుల రోడ్డుకు 50x80 సైజు 9 1/4 సెంట్లు ఉత్తరం ఫేసు ప్లాటు అమ్మబడును. సెల్: 87902 62374.

కర్నూలు టు నంద్యాల రోడ్‌లో మారుతి ఎస్టేట్ నందు జనప్రియ అపార్ట్‌మెంట్స్ వెనుక ప్లాట్ నెం.113. సైజు 60X20 తూర్పు ఫేస్ గల ప్లాటు అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర: 96669 64909.

కర్నూలు విశ్వకేశవ నగర్‌లో 40X60 తూర్పు ముఖం ఓపెన్ ప్లాట్ అమ్మకానికి కలదు. సెంట్ ధర -20లక్షలు. No బ్రోకర్స్. Cell- 77994 48909.

చిన్నటేకూరు N.H.44, హైస్కూల్ ప్రక్కన, శివకేశవ కాలనీ నందు 30x40 సైజు ప్లాట్లు అమ్మబడును. సెంటు ధర: 1 లక్ష 20 వేలు. @ 99890 65212, 70130 28852.

అమరావతి-కడప ఎక్స్‌ప్రెస్‌హైవే ఆనుకుని పోరుమామిళ్లకు చేరువలో శ్రీగంధం మొక్కలతో కూడిన ఫాంల్యాండ్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి ✆ 9959117475.

కర్నూలు టౌన్ నందు నందికొట్కూరు రోడ్డులో ఎల్లమ్మ గుడి దగ్గర 30x50 కొలతలు గల 6 ప్లాట్స్ అమ్మబడును. మొత్తం విస్తీర్ణం: (90x100) ధర: 1.30 లక్షలు. 85550 90681, 94402 08838.


కర్నూలులో కృష్ణానగర్, దేవనగర్ రైల్వేగేటు నుండి 300 మీటర్ల దూరంలో ఇండ్ల ప్రక్కన 2.75 సెంట్ల ప్లాట్లు అమ్మబడును. సెంటు 1కి రూ॥ 4,50,000 మాత్రమే. 100% బ్యాంకు లోను సౌకర్యం. 91821 87230.

LEASE / RENT

కర్నూలు జోహరాపురం 60 అ॥ల రోడ్డుకి తూర్పు, ఉత్తరం, దక్షిణం 3 రోడ్లు గల 22 సెంట్లు ఓపెన్ ప్లాటు కాలేజీలకు గాని, హాస్పిటల్స్‌కి గాని లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 94402 25328.

WANTED

కర్నూలుకి 15KM దూరంలో కాని నన్నూరు నుండి లొద్దిపల్లె మధ్యలో మెయిన్ రోడ్‌కి 10 నుండి 15 ఎకరముల పోలము కొనడానికి కావలెను. 7989947789. 9581448449.



సంతోష్‌నగర్ లోపల ఇంటర్‌నేషనల్ స్కూల్ బిల్డింగ్ పర్మిషన్‌తో ఫర్నీచర్‌తో సహా బాడుగకు ఇవ్వబడును. అర్జెంటుగా సంప్ర॥ 77029 66308, 94402 92960.

కర్నూలు కొత్తబస్టాండు & రైల్వే స్టేషన్‌కు దగ్గరలో ఇందిరాగాంధీ నగర్, మార్కెట్ యార్డు ఎదురుగా, 1st ఫ్లోర్, 2 BHK ఇల్లు బాడుగకు కలదు. Rent: 5500/- సంప్ర॥ 94406 55879.

నంద్యాల రోడ్డు రిలయన్స్ పెట్రోల్ బంకు దగ్గర న్యూ బాలాజి మెడికల్ స్టోర్స్ (విత్ మెడిసిన్‌తో) అద్దెకు కలదు. 94409 11765, 94403 51491.

COMMERCIAL

Skanda Business Park, చందనబ్రదర్స్ వెనుక లైను, షాపు నెం. 4,5,6 అద్దెకు ఇవ్వబడును. అబ్దుల్లాఖాన్ ఎస్టేట్, కర్నూలు. Ph: 94416 97849.



Wanted D.T.P. Operator Male/ Female. To work in Educational Institute. Cont: 98498 17753, 85007 86209.

Wanted Accountant: 4-5 yrs. experience, good knowledge in Accounts & Computers. Billing Asst. good knowledge in Computer Operator/ Male or Female. Walk-in: DB Electronics, Opp. Exhibition ground, KNL. ✆ 91822 27120.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email:md@podaranfoods.com

Wanted Teachers for Primary English, Maths, Social, Contact Andhra Public School, Narasaraopet, Guntur Dist (A.P) Ph: 81427 77617, 81427 77618.

ప్రభుత్వంచే గుర్తింపబడిన ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పార్ట్/ ఫుల్‌టైం పనిచేయుటకు ఏజెంట్స్ కావలెను. Ph: 81420 51610, 88018 41831.

రాధాక్రిష్ణన్ హాస్పిటల్స్, ప్రకాశ్‌నగర్, కర్నూలులో పనిచేయుటకు OT సిస్టర్స్/ బాయ్స్, ఫార్మసీ బాయ్స్, PRO's , ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. జీతభత్యములు అర్హత అనుభవమునుబట్టి ఉండును. ✆ 94910 37073.

కర్నూలులో ప్రముఖ ఏజెన్సీలో పనిచేయుటకు సేల్స్ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ & డ్రైవర్స్ కావలెను. C.క్యాంపు, క్రిష్ణనగర్, కల్లూరు, షరీఫ్‌నగర్ వారికి ప్రిఫరెన్స్. ✆ 9949202393, 9700990578.

కర్నూలు, నంద్యాలలోని ప్రముఖ స్కూల్స్, హాస్పిటల్స్, అపార్ట్‌మెంట్స్, ఫ్యాక్టరీస్‌లో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కా॥. భోజనం కలదు. Q: 7th to డిగ్రీ. ✆ 9581776922, 26.

TV 24x7 న్యూస్ ఛానల్‌లో పనిచేయుటకు న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్/ డిగ్రీ. జీ: 18,000 ✆ 9676452995/ 9553308421.

ఆళ్ళగడ్డ, నంద్యాలలో మార్కెటింగ్ విభాగంలో ఫీల్డ్ వర్క్ చేయుటకు బాయ్స్ కావలెను. జీతం: 8వేలు, అ: 10th ఆపైన. బొమ్మలసత్రం. NDL. Cell: 87904 04122.

Z.M.ట్రేడర్స్ నందు ప్రముఖ BEE, KAY, Turbo 500D/ 550D, స్టీల్ అమ్ముటకు సేల్స్ ఆఫీసర్స్ కావలెను. అర్హత: Degree/ other. Cell: 90105 96596.

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్లు కావలెను. ✆ AP:8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన ANM, GNM నర్సులు & PRO's కావలెను. ధన్వంత్రి హాస్పిటల్, కొత్తబస్టాండ్, KNL. Ph: 08518 - 225439.

కర్నూలులోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న రమ హోటల్ (వెజ్ - నాన్‌వెజ్)లో పనిచేయుటకు నాన్‌వెజ్ మాస్టరు, వెజ్ టిఫిన్ మాస్టరు, సప్లయర్స్ కావలెను. ✆ 98667 58310.

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

ఇంటివద్ద ఉండి పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ జాబ్‌చేస్తూ అధిక సంపాదన సంపాదించడం కొరకు సంప్రదించండి. ✆ 095764 93760, 075649 14271.

జ్యోతిమాల్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, లిఫ్ట్ గర్ల్స్, పార్కింగ్ బాయ్స్ కావలెను. ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించండి. జానకిరాముడు, ✆ 99892 41261.

కర్నూలు & అన్ని మండలాల వారిగా మా సైన్స్ ల్యాబ్ పరికరములు అన్ని రకాల విద్యా సంస్థలకు పరిచయం చేయుటకు ఇంటర్, డిగ్రీ, MBA చదివిన యువకులు కావలెను. పర్మనెంటు ఉద్యోగం + జీతం + TA ఇవ్వబడును. బయోడేటా + ఫోటో + ఫోన్ నెంబరును మెయిల్ చేయవలెను. madhuscientificlab@gmail.com మధు సైంటిఫిక్ ల్యాబ్, Opp. సెంట్రల్ ప్లాజా, K.M.C. కాంప్లెక్స్, కర్నూలు. Ph: 08518 - 279327, 94409 10779.

కొత్తగా ప్రారంభం అయిన డీలక్స్ A/C సెలూన్ పార్లర్ నందు పని చేయుటకు వర్కర్స్ కావలెను. సంప్ర॥ అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్ ప్రక్కన, K.E.ప్లాజా, 86867 27686, KNL.

వంశీ క్లినిక్, గాయత్రి ఎస్టేట్స్‌లో పని చేయుటకు ఇద్దరు లేడీ రిసెప్షనిస్ట్స్ కావలెను. సంప్ర॥ 77023 20517.

SBI & ప్రముఖ ఫైనాన్స్ సంస్థలకు కలెక్షన్ చేయుటకు KNL, NDL, ADN ప్రాంతాలవారిగా MKT Executives, టీమ్ లీడర్స్, Off. Asst. M/F. సంప్ర॥ SSS అసోసియేషన్, ZP ప్రక్కన, కర్నూలు. 96663 37890.

సోమిశెట్టి తనిష్క్ ఫంక్షన్ హాల్ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర॥ 86880 97940.

MARKETING / SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

FACULTY / TEACHERS

Wanted Teachers to teach English & Science for IIIrd to Xth Classes. Vijaya Public School, Budhavara Peta, KNL ✆ 90004 94649.

Wanted E/M Teachers for U.K.G. and V to VIII Class Maths. Shri Aditya School, Kallur, Kurnool. ✆ 94901 30596.

Wanted Teachers for Biology & Social (English Medium) with P.G. + B.Ed. S.V.Schools, Chinna Tekur, H.M. ✆ 94412 22998, 89779 45674.

ACCOUNTING

Need Office Asst Cum Accountant. Good Computer Know Is Must. Kurnool Local. Send CV To kshetra.ipl@gmail.com Ph: 7386042688.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325

SECURITY GUARDS

కర్నూలు పట్నం నందు పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ & లేడి గార్డ్స్ వెంటనే కావలెను. చదవు: 10th Class, సంప్రదించండి: 9010273712/ 9000492993



Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఏషియన్ రోయింగ్ ఛాంపియన్ షిప్-2017కు కానిస్టేబుల్ తేజేశ్వరరెడ్డి ఎంపిక



కర్నూలు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఈ ఏడాది సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు థాయిలాండ్‌లో జరిగే ఏషియన్ రోయింగ్ ఛాంపియన్ షిప్-2017కు మన రాష్ట్రం నుంచి జిల్లా పోలీసుశాఖకు చెందిన కె.తేజేశ్వరరెడ్డి (పీసీ 1399) ఎంపికయ్యారు. మన దేశం నుంచి 18 మంది క్రీడాకారులు పాల్గొంటుండగా రాష్ట్రం నుంచి ఇతనొక్కడే ఎంపికయ్యారు. ఈనెల 30న బయలుదేరి వెళ్లనున్న ఈయన విజయం సాధించాలని తల్లిదండ్రులు, సన్నిహితులు ఆకాంక్షించారు. ఇటీవల భోపాల్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీలో బంగారుపతకం సాధించిన సంగతి తెలిసిందే.



స్వామి దర్శనానికి వచ్చిన మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి

రాఘవుడి సన్నిధిలో న్యాయమూర్తులు

మంత్రాలయం, న్యూస్‌టుడే : మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి దర్శనార్థం న్యాయమూర్తులు వేరు వేరు సమయాల్లో శ్రీ మఠానికి వచ్చారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి రమేష్, కోల్లార్ సీనియర్ సివిల్ జడ్జి హెచ్‌ఆర్ రవికుమార్ శుక్రవారం మంత్రాలయానికి వచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మ, రాఘవేంద్ర స్వామి మూలబృందావనాన్ని దర్శించుకొని పూజలు చేశారు. కాగా శనివారం రాత్రి, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జయంత్ పాటిల్, గుత్తి సీనియర్ సివిల్ జడ్జి హరి నారాయణ మంత్రాలయానికి చేరుకొన్నారు. న్యాయమూర్తుల వెంట పీఆర్ఓ ఐపీ నరసింహామూర్తి, తదితరులు ఉన్నారు.



పోలీసు స్టేషన్‌లో ఉన్న నిందితులు

హత్యా యత్నం కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాలలోని తెదేపా నాయకుడు అభిరుచి మధుపై ఈనెల 24న హత్యా యత్నానికి పాల్పడిన వైకాపా నాయకుల్లో ముగ్గురు నిందితులను శుక్రవారం రాత్రి అరెస్టు చేసినట్లు స్థానిక రెండో పట్టణ సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆదిరెడ్డి, కౌన్సిలర్ జాకీర్ హుసేన్, చంద్రాయుడులను అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చినట్లు చెప్పారు. ఉప ఎన్నిక జరిగిన మరునాడే నంద్యాలలో పట్టపగలు తెదేపా నాయకుడు మధు, వైకాపా నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి తదితరులకు మధ్య జరిగిన ఘర్షణలో శిల్పా వర్గీయులు మధుపై దాడి చేయడం, ఆయన అంగరక్షకుడు గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరపడం, అనంతరం కొబ్బరి బొండాల కత్తితో మధు ప్రతి సవాలు చేయడం రాష్ట్రమంతా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణలో ఇరువర్గాలపై కేసులు నమోదయ్యాయి.

గన్‌మెన్ కాల్పులు సరైన చర్యే...

న్యూస్‌టుడే, కర్నూలు నేరవార్తలు: నంద్యాలలో ఈనెల 24న జరిగిన ఘర్షణ సందర్భంగా తెదేపా నాయకుడు అభిరుచి మధు గన్‌మెన్ గాలిలో కాల్పులు జరపడం సరైన చర్యేనని ఎస్పీ గోపీనాథ్ జెట్టి పేర్కొన్నారు. ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉప ఎన్నిక పోలింగ్ ముగిసిన మర్నాడు శిల్పా చక్రపాణిరెడ్డి, అభిరుచి మధుల మధ్య జరిగిన ఘటన యాదృచ్ఛికమేనన్నారు. ప్రత్యర్థి వర్గీయులు దాడికి దిగడం, రాళ్లు రువ్వడంతో ఆత్మరక్షణ కోసమే అభిరుచి మధు కొబ్బరి బొండాల దుకాణంలో నుంచి కత్తి తీసుకున్నట్లు తెలిపారు. రాళ్ల దాడి అదుపు చేసేందుకు గన్‌మెన్ కాల్పులు జరిపారని వివరించారు. మధుపై రౌడీషీటు ఉన్నా ప్రాణహాని ఉన్నందున గన్‌మెన్‌ను ఇచ్చామని, ప్రతిఒక్కరిని కాపాడటం పోలీసు బాధ్యత అన్నారు. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి ఇంటిలిజెన్స్ సెక్యూరిటీ కమిటీ సమావేశంలో గన్‌మెన్ కేటాయింపుపై సమీక్షిస్తారన్నారు.

అందరివాడికి ఆత్మీయ సత్కారం











విమానాశ్రయంలో వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనా చౌదరి, సభాపతి కోడెల శివప్రసాదరావు

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత శనివారం తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ముప్పవరపు వెంకయ్యనాయుడికి రాజధాని వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఊరూవాడా ఏకమై.. చిన్నాపెద్దా కలిసి వచ్చి.. కరతాళధ్వనులతో ఆయన రాకను వేడుకగా నిర్వహించారు. దారి పొడవునా.. విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. చేతులలోని జాతీయ పతాకాలను ఊపుతూ జేజేలు పలికారు. వెంకయ్య అందరికీ అభివాదం చేస్తూ గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కలసి ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకు సాగారు.

– ఈనాడు, అమరావతి









గజమాలతో వెంకయ్యకు సత్కారం



గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబులతో ఉపరాష్ట్రపతి వెంకయ్య ముచ్చట్లు

సచివాలయం వద్ద జరిగిన సత్కార సభలో వెంకయ్యనాయుడుకి ఆశీర్వచనాలు అందిస్తున్న తితిదే వేదపండితులు



మోదీ మాస్క్‌తో అభిమాని





మార్గ పొడవునా విద్యార్థుల స్వాగత హేల



విమానాశ్రయం నుంచి ప్రదర్శనగా వెళుతున్న వెంకయ్య





గన్నవరం నుంచి విజయవాడ వరకు జాతీయపతాక రెపరెపలు



తప్పెట గుళ్ల కళాకారుల ఉత్సాహం



ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం..

ఉప రాష్ట్రపతి ర్యాలీ గన్నవారం విమానాశ్రయం నుంచి ప్రారంభమైంది. పాఠశాల విద్యార్థులు ఉదయం 8గంటలకే రహదారుల పైకి చేరుకున్నారు. క్రమ శిక్షణతో మెలిగి.. రహదారికి పక్కగా వరుసగా నిలబడ్డారు. విమానాశ్రయం వీఐపీ ద్వారం వద్ద నుంచి ప్రారంభించి.. స్వాగత ఏర్పాట్లు అట్టహాసంగా చేశారు. వందలాది కళాకారులు నృత్యాలు, విచిత్ర వేషధారణలు, విన్యాసాలు, ప్రదర్శనలతో ఉపరాష్ట్రపతిని ఆహ్వానించారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాకారులు పగటి వేషాలు, జానపద, గరగ నృత్యాలు, పులివేషాలు, గిరిజన కొమ్ము నృత్యాలు, తప్పెటగుళ్లు, డ్రాగన్లతో ప్రదర్శనలను దారి పొడుగునా ఏర్పాటు చేశారు. గ్రామీణ డప్పు వాయిద్య కళాకారులు, కోలాట కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రారంభంలో సెయింట్ జాన్స్ విద్యార్థులు తమ బ్యాండ్‌తో ఆకట్టుకున్నారు. బందరు రోడ్డులో సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు తమ బ్యాండ్‌తో అదరగొట్టారు. ఇలాగే దారిలో విద్యార్థులు ఎక్కడికక్కడ ఉత్సాహంగా స్వాగత వేడుకల్లో పాల్గొన్నారు.

దారి పొడవునా జేజేలు

గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నెమ్మదిగా.. సాగుతూ ముందుకెళ్లింది. 23 కిలోమీటర్ల మేర విద్యార్థులు, ప్రజలు, నాయకులు ఉండడంతో అందరినీ పలకరిస్తూ.. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకుసాగారు. దీంతో విమానాశ్రయం వద్ద ఉదయం 9.20 నిమిషాలకు ప్రారంభమైన ర్యాలీ.. విజయవాడ ప్రకాశం బ్యారేజీ సమీపంలో ఉన్న శనీశ్వరాలయం వద్దకు చేరుకునే సరికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది. జాతీయ రహదారి మీదుగా సాగిన ర్యాలీ రామవరప్పాడు చౌరస్తా, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం, రమేష్ ఆసుపత్రి మీదుగా బెంజిసర్కిల్‌కు చేరుకుంది. అక్కడి నుంచి బందరు రోడ్డులోనికి ప్రవేశించి.. ఇందిరాగాంధీ స్టేడియం, స్వరాజ్యమైదానం, పోలీస్ కంట్రోల్‌రూం ముందున్న పైవంతెన మీదుగా.. మున్సిపల్ కార్పొరేషన్ ముందునుంచి సాగింది. బెంజిసర్కిల్ వద్ద భారీగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కత్తి, కర్రసాముతో పాటూ అన్ని రకాల కళాకారులు తమ ప్రదర్శనలతో స్వాగతం పలికారు. మధ్యలో అక్కడక్కడా వాహనాన్ని ఆపి.. స్థానిక నాయకులు వెంకయ్యనాయుడిని సత్కరించారు. ప్రకాశం బ్యారేజీ వద్ద తెదేపా, భాజపా నాయకులు స్వాగతం పలికారు. అక్కడితో.. ఓపెన్‌టాప్ స్వాగత ర్యాలీ ముగిసింది. అనంతరం వెలగపూడి సచివాలయం చేరుకున్న వెంకయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పౌర సన్మానం చేశారు. కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న గిరిజన నృత్యం



ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచిన గిరిజన యువతులు



మత్స్యకారుల వేషధారణలో విద్యార్థులు



బేతాళ నృత్యాల సందడి



బ్యాండ్ బాజారే



పేకాటకు అడ్డా చాగలమర్రి

☛ రూ.1.54 లక్షలు స్వాధీనం

చాగలమర్రి, న్యూస్‌టుడే: మండల కేంద్రం ముత్యాలపాడు బస్టాండు సమీపంలోని ఓ ఇంటిని పేకాట స్థావరంగా మార్చి పేకాట ఆడుతున్న 16 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ, సీఐ, చాగలమర్రి ఎస్సై, ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు. చాగలమర్రిలోని చింతలచెరువు రస్తాలోని ఇంటి నెంబరు 1-21-36లో పేకాట (అంధర్‌బాహర్) ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేయడం జరిగిందన్నారు. కడప జిల్లా, కర్నూలు జిల్లాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 16 మందిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. నిందితుల నుంచి రూ.1.54లక్షలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. విచారణలో బుర్ర చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డిలనే ఇద్దరు వ్యక్తులు పేకాట హౌస్ నడుపుతున్నట్లు తేలిందన్నారు. వీరిద్దరిపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు.



వివరాలు తెలుపుతున్న ఎస్సై

గతంలో రెండు దఫాలుగా దాడులు

చాగలమర్రిలోని చింతలచెరువు రస్తాలోని ఓ ఇంట్లో గడిచిన రెండు నెలల్లోనే రెండు దఫాలుగా పోలీసులు దాడులు నిర్వహించి పేకాటరాయళ్లను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇదంతా ఆ ఇంటి యజమాని, మరో వ్యక్తి తెదేపాకు చెందిన నాయకుడు నరసింహారెడ్డి నడుపుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తొలిసారి 19.6.2017వ తేదీన అదే ఇంటిపై పోలీసులు దాడి చేసి కడప జిల్లాకు చెందిన 11 మందిని, రూ.26,500 స్వాధీనం చేసుకోవడం జరిగింది. శుక్రవారం అదే ఇంటిపై పోలీసులు దాడి చేసి 16 మందిని అదుపులోకి తీసుకుని రూ.1.54లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

ఆర్థిక సమస్యలతో ప్లంబర్ ఆత్మహత్య

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలోని బుధవారపేటకు చెందిన సల్కాపురం హరి (35) ఆత్మహత్య చేసుకున్నారు. ప్లంబర్‌గా పనిచేస్తున్న హరి లక్ష్మి అనే యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె సంతానం. తాగుడుకు బానిసైన ఇతడు ఆర్థిక ఇబ్బందులు, తీర్చలేని అప్పులతో ఒత్తిడికి గురయ్యారు. గతంలో పలుమార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కుటుంబసభ్యులు ధైర్యం చెప్పారు. అప్పుల దిగులుతో శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయారు. శనివారం ప్రకాశ్‌నగర్ ఈద్గా వద్ద పట్టాలపై శవమై కనిపించారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమయ్యింది. కర్నూలు రైల్వే పోలీసుస్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ ఏడుకొండలు ఘటనాస్థలంలో లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా మృతుడి వివరాలు తెలుసుకొని సమాచారం ఇచ్చారు. భర్త ఆత్మహత్యతో నలుగురు పిల్లలతో లక్ష్మి కన్నీరుమున్నీరయ్యారు. కనీసం సొంతిల్లులేని ఆమెను ప్రభుత్వం ఆదుకోవాలని బంధువులు కోరారు. కర్నూలు రైల్వే పోలీసుస్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



హరి(పాతచిత్రం)



రఘు (పాత చిత్రం)

విద్యుదాఘాతంతో యువ రైతు మృతి

నగరడోణ (చిప్పగిరి), న్యూస్‌టుడే : పొలం పనులకు వెళ్లిన ఓ యువ రైతు విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన శుక్రవారం చిప్పగిరి మండలంలో జరిగింది. నగరడోణ గ్రామానికి చెందిన మేకల నాగేష్, రత్నమ్మ దంపతులకు రఘు(22) మొదటి కుమారుడు. ఇతను తమ పొలంలో మిరప పంట వేశారు. దానికి నీళ్లు పెట్టేందుకు శుక్రవారం రాత్రి పొలానికి వెళ్లారు. రాత్రి గాలీవాన వీయడంతో వ్యవసాయ కనెక్షన్‌కు చెందిన విద్యుత్తు తీగ తెగి కిందపడింది. దీనిని గమనించని అతను దానిపై కాలు పెట్టడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఐటీఐ చేసిన రఘు తన తండ్రికి వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటున్నారు. చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు విలపించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. రఘు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని సర్పంచి నాగేంద్ర అధికారులను కోరారు.



సూచనలను ఇస్తున్న సీఎస్‌వో నాగేశ్వరరావు

శ్రీశైల దేవస్థానం సీఎస్‌వోగా నాగేశ్వరరావు

శ్రీశైలం, న్యూస్‌టుడే: ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల దేవస్థానం భద్రతా అధికారిగా (సీఎస్‌వో)గా నాగేశ్వరరావును ఈఓ భరత్‌గుప్తా నియమించారు. శ్రీశైలం ఎస్సై, సీఐగా గతంలో ఆయన విధులు నిర్వహించారు. పదవీ విరమణ అనంతరం ఇప్పుడు ఈ కొత్త బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం సిబ్బందికి భక్తులతో ప్రవర్తించాల్సిన తీరు, భద్రత విషయంలో సూచనలు చేశారు.

నీటిమట్టం 782.40 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయంలో శనివారం నీటిమట్టం 782.90 అడుగుల వద్ద నీటి నిల్వ సామర్థ్యం 21.4843 టీఎంసీలుగా ఉంది. 24 గంటల వ్యవధిలో జలాశయంలో 30 కూసెక్కుల నీరు ఆవిరైంది. వర్షపాతం 19.40 మి.మీ.గా నమోదైంది. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి ఇంకా నీటి ప్రవాహం ఏర్పడలేదు. స్థానికంగా ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 32 కనిష్ఠంగా 22 డిగ్రీలుగా నమోదయ్యాయి.

నేటి నుంచి మద్యం విక్రయాలు బంద్

కర్నూలు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు తేదీల్లో జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం, కల్లు విక్రయాలను నిలిపివేయాలని కలెక్టర్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు మద్యనిషేధ అబ్కారీశాఖ అధికారులు వారివారి పరిధిలోని బార్లు, మద్యం, కల్లు దుకాణ నిర్వాహకులకు తాఖీదులు జారీ చేశారు. చాగలమర్రి, గోస్పాడు, రుద్రవరం, శిరువెళ్ల, రేవనూరు, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, సంజామల, కొలిమిగుండ్ల, మహానంది, బండిఆత్మకూరు, గడివేముల, నందివర్గం, ఆత్మకూరు, వెలుగోడు, పాములపాడు, కొత్తపల్లె, జూపాడుబంగ్లా, మిడ్తూరు, ముచ్చుమర్రి, డోన్, కృష్ణగిరి, పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, జొన్నగిరి, దేవనకొండ, ఆవుకు, ప్యాపిలి, జలదుర్గం, ఎన్.రాచర్ల, కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందివర్గం, మంత్రాలయం, మాధవరం, కోసిగి, పెద్దకడుబూరు ,ఆలూరు, హొళగుంద, హాలహర్వి, చిప్పగిరి, ఆస్పరి, కౌతాళం, పెద్దతుంబలం, ఓర్వకల్లు, ఉల్లిందకొండ, కోయిలకుంట్ల ప్రాంతాల్లో ఈనెల 27వతేదీ ఉదయం 6గంటల నుంచి 28న ఉదయం 6 గంటల వరకు, బేతంచెర్ల, బనగానపల్లె మండలం, బనగానపల్లె పట్టణంలో ఈనెల 28వతేదీ ఉదయం 6 గంటల నుంచి 29వతేదీ ఉదయం 6 గంటల వరకు, ఆదోని, నంద్యాల, పాణ్యం, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, సున్నిపెంట, శ్రీశైలం ప్రాంతాల్లో ఈనెల 28వతేదీ ఉదయం 6 గంటల నుంచి 30వతేదీ ఉదయం 6 గంటల వరకు, కర్నూలు, కల్లూరు సెప్టెంబర్ 1వతేదీ ఉదయం 6 గంటల నుంచి అదే నెల 3వతేదీ ఉదయం 6 గంటల వరకు విక్రయాలు నిలిపివేయాలని ఆదేశించారు.

మల్లన్న సేవలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను శనివారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద ఏఈవో కృష్ణారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఆయన శ్రీస్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట తెదేపా నాయకులు టీఎండీ రఫీ, లక్ష్మీనారాయణ, జూలేనాయక్, అన్నదానం మల్లికార్జున, శ్రీనివాసరెడ్డి, యుగంధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నందినీకేతన్‌లో ఎమ్మెల్యే స్థానిక తెదేపా నాయకులతో సమావేశమయ్యారు. కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉండేందుకు తీసుకోనున్న చర్యలను ఎమ్మెల్యే వివరించారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.



స్వామివారి దర్శనానికి వస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, పక్కన అనుచరులు

సెప్టెంబర్ 16 నుంచి రైతు విముక్తి యాత్రలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: రైతుల అప్పులు రద్దు, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్న డిమాండ్లతో దక్షిణాది రాష్ట్రాల్లో సెప్టెబర్ 16వ తేది నుంచి 'రైతు విముక్తి యాత్ర' చేపడుతున్నట్లు అఖిల భారత రైతు కూలీ సంఘం ప్రకటించింది. శనివారం సున్నిపెంటలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆ సంఘం అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని పరిగణలోకి తీసుకొని 10 అంశాలను తీర్మానం చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు చర్చించారు. రైతు విముక్తి యాత్రలో 140 రైతు సంఘాలతో పాటు స్థానిక అనేక రకాల సంఘాలు భాగస్వామ్యమై యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. నవంబర్ 20 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసే వరకు రైతు డిమాండ్లపై రైతు పార్లమెంట్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ యాత్రలో ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య, కేంద్ర కార్యవర్గ సభ్యులు దుర్గాప్రసాద్, రంగయ్య తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు వి.మల్లికార్జున, జిల్లా కార్యదర్శి నరసింహం, స్థానిక నాయకులు వై.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి పడి వ్యక్తి మృత్యువాత

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే : రైలులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి కింద పడి మృతి చెందిన ఘటన ఆదోని రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. ఓ గుర్తుతెలియని వ్యక్తి శుక్రవారం ఉదయం నాందేడ్ నుంచి చెన్నై వెళ్తున్న సూపరఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో వెళుతున్నారు. ఆదోని రైల్వేస్టేషన్ సమీపంలోని ఆకాశవంతెన వద్ద ప్రమాదవశాత్తు కింద పడి దుర్మరణం పాలయ్యారు. అతని చేయి రైలు బోగీ వాకిలి దగ్గర ఉండగా మరో చేయి, కాలు, మొండెం రైలు పట్టాలపై పడ్డాయి. సమాచారం అందుకున్న ఆదోని రైల్వే పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు వివరాలు సేకరించినట్లు హెడ్ కానిస్టేబుల్ ఫక్రుద్దీన్ తెలిపారు. అతని దుస్తులు, కార్డులను పరిశీలించగా యాచకుడిగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బోగీలోని వాకిలి వద్ద కూర్చొని ఉండగా ప్రమాదవశాత్తు జారి కింద పడి మృతి చెంది ఉంటారని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

గంగవరం (శిరువెళ్ల), న్యూస్‌టుడే: వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లీ ప్రమాదవుశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడి మృతి చెందిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన కుమ్మరి ధనుంజయ కుమారుడు ప్రసాదు (18) గ్రామ సమీపంలోని సొంత వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి ప్రమాదవుశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు ఏఎస్సై బ్రహ్మం తెలిపారు. శవ పరీక్ష నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ధనుంజయడు ఫిర్యదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వివరించారు.

వివాహిత దుర్మరణం

దేవనబండ (పత్తికొండ గ్రామీణ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని దేవనబండ గ్రామానికి చెందిన మల్లిక (34)అనే వివాహిత విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. మృతురాలి బంధువులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు పొలం పనులకు వెళ్లిన ఆమె ఇంటికి చేరుకున్న వెంటనే తాగునీటి కొళాయి నుంచి నీరు పట్టుకోవడానికి మోటారును వేసింది. మోటారు వద్ద పైపు పెడుతుండగా విద్యుత్తు ప్రవహించి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త శ్రీనివాసులు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గ్రామ సర్పంచి సుంకమ్మ, ఎమ్పీటీసీ సభ్యురాలు లలితమ్మ, ఆయా పార్టీల నాయకులు మృతురాలికి సంతాపం తెలిపారు.



మృతురాలు మల్లిక

మాజీ ఆర్ఐసీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: తెదేపా నాయకుడు మాజీ ఆర్ఐసీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డితోపాటు మరో నలుగురిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక కేసు నమోదు చేసినట్లు స్థానిక మూడో పట్టణ సీఐ దేవేంద్ర శనివారం తెలిపారు. ఈనెల 24వ తేదీ రాత్రి నంద్యాల పరిధిలోని నూనెపల్లె దళితవాడలో వినాయక విగ్రహం ఏర్పాటు చేసే విషయంలో ఏవీ సుబ్బారెడ్డి తన అనుచరులతో కలిసి నూనెపల్లెకు వెళ్లి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓ మహిళను కులం పేరుతో దూషించారని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏవీ సుబ్బారెడ్డితోపాటు లక్ష్మిపతి, శంకరయ్య, తిమ్మయ్య, బాలతిమ్మయ్యలపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

రాణాలో వాహనాల వేలం

కర్నూలు నేరవార్తలు, న్యూస్‌టుడే: కేసులకు సంబంధించిన పలు ద్విచక్రవాహనాలను కోర్టు అనుమతితో కర్నూలు డీఎస్పీ రమణమూర్తి సమక్షంలో శనివారం స్థానిక కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో బహిరంగ వేలం ద్వారా విక్రయించారు. ఒక్కో వాహనం చొప్పున మొత్తం 15 ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించగా మొత్తం రూ.52 వేలు రాగా కొనుగోలుదారులు జీఎస్టీ కింద మరో రూ.9360 చెల్లించారు. మొత్తం వచ్చిన రూ.61,360ను వాణిజ్య పన్నులశాఖకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. వేలంపాటలో సీఐ డేగల ప్రభాకర్, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాణి, వీఆర్ఓలు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డిలు, ఎస్సైలు చంద్రశేఖర్‌రెడ్డి, మోహన్‌కిషోర్‌లు పాల్గొన్నారు.

శోభాయమానం..
ఆధ్యాత్మిక సంబరం

- దేదీప్యమానంగా మండపాలు
- జిల్లా అంతటా భక్తుల సందడి

పార్వతీ తనయా పాహిమాం.. లంబోదరా మము బ్రోవరా.. జై వినాయకా.. జై జై వినాయకా అంటూ జిల్లా వాసులు బొజ్జ గణపయ్యను మనసార పూజించారు. శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకొని ఊరువాడా విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తులు స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో సేవించారు. రంగు రంగుల దీపాలంకరణలో మండపాలను ముస్తాబు చేశారు. అంతటా ఆధ్యాత్మికత పరవళ్లు తొక్కింది. వినాయక ఉత్సవ కమిటీలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

-న్యూస్‌టుడే బృందం


నంద్యాలలోని బాలాజీ కాంప్లెక్స్‌లో రత్నగణపతి


గడివేములలోని శివాలయంలో..


ఆదోని: బీరప్ప నగర్‌లో దశావతారంలో..


కర్నూలులో..
నెమలి పింఛాలతో..


కర్నూలులో... పూజలందుకున్న ఆదిదేవుడు


ఎమ్మిగనూరులోని ఆంజనేయస్వామి వీధిలో నాట్య వినాయకుడు


బేతంచెర్లలో శివగణేశ్ కమిటీ ఆధ్వర్యంలో


కర్నూలులో... శివయ్య, పార్వతీ దేవి దంపతుల ఇష్టపుత్రుడు


కర్నూలులో.. లాహిరి లాహిరి లాహిరిలో...


కర్నూలులో.. వక్రతుండ మహాకాయ..


మద్దికెరలోని మోమిన్ వీధిలో
శ్రీవేంకటేశ్వర స్వామి రూపంలో సాక్షాత్కారం


ఆదోని: సట్టా బజారులో
విశ్వరూపుడిగా


ఆత్మకూరులో పార్వతీతనయా

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

ప్రతిభ

వృక్షశాస్త్రం

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్క స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు — మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్షశాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేకపోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja


Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.


Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా... మనకు తెలిసిన పేరే... మరి తెలియని ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!

- ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.
- పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.
- ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)
- మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.
- రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.
- ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.
- అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.
- వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

విదేశం... విశేషం!





దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్
జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



- ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే.
- ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



- మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్లు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.
- వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.
- మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.
- ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.
- ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.
- ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

ఎందుకు? ఏమిటి? ఎలా?

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- బి. రాజేశ్వర్, పొన్కల్

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారి పోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)



మన శక్తి కన్నా చాలా సార్లు సహనం మంచి ఫలితాల్ని ఇస్తుంది
– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!



టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- జి.డి.ఆర్. పట్నాయక్, ఖమ్మం


అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు

అక్షరాలా బొమ్మ



రాష్ట్రస్థాయి వైద్య విజ్ఞాన సదస్సు నేడు

కర్నూలు వైద్యాలయం న్యూస్‌టుడే: ఏపీ ఛాప్టర్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి వైద్య విజ్ఞాన సదస్సు నగరంలోని సూరజ్‌గ్రాండ్ హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శంకర్ శర్మ, డాక్టర్ రంగారెడ్డి తెలిపారు. శనివారం డాక్టర్ మోహన్‌రెడ్డి, డాక్టర్ సాయికుమార్‌తో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత మొదటి సమావేశం కర్నూలులో జరుగుతోందన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, ఏషియన్ గ్యాస్ట్రో ఎంట్రాలజి ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టులు నరేష్‌భట్, శివప్రసాద్‌తో పాటు రాష్ట్రం నుంచి పలువురు నిపుణులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరెడ్డి, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సురేష్‌భట్ ఆధ్వర్యంలో వైద్యవిజ్ఞాన సదస్సు జరుగుతుందని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ ఛాప్టర్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శంకర్ శర్మ

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: **కాలాంతకులు** (శోభన్‌బాబు, జయసుధ), 10-00: **మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు** (ఎన్టీఆర్, కృష్ణకుమారి), **మధ్యాహ్నం:** 1-00: మాట్నీ: **నువ్విలా** (హవీష్, యామీగౌతమ్), **సాయంత్రం:** 4-00: ఈవినింగ్‌షో: **హేమాహేమీలు** (కృష్ణ, ఏఎన్నార్), **రాత్రి:** 7-00: ఫస్ట్‌షో: **ప్రజానాయకుడు** (కృష్ణ, కాంచన), 10-00: **అపురూపచిత్రాలు:** నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) –** ప్రాన్స్ తెంపుర & యెకిసొబ్బ చికెన్ నూడుల్స్, **ఉ.9.30: గోరుముద్దలు –** టమాటో కోకోనట్ సూప్, **ఉ.11.00: బాబాయ్ హోటల్ –** వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, **ఉ.11.30: సూపర్ చెఫ్** - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00: అతిథి** - ఇంటింటి నేస్తం, **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా చెఫ్** - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, **మ.2.45: పదండి విందుకు –** ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ –** సఫేద్ చికెన్, **మ.3.30: మా ఊరి రుచులు –** బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, **సా.5.00: స్నాక్స్ –** బ్రెడ్ దహీ వడ, **రా.7.00: మమ్మీస్ కిచెన్ –** జొన్న దోస, **రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) –** మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో –** అవకాడొ క్రీప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది? సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **ప్రసన్న గణపతి సిదూ దేవాలయం, ఓమాహా, అమెరికా,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 **లక్ష్యం,** 11-00 ఘంటారావం, 11-30 **తెలుగు వెలుగు, మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి, 09-30 యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: **అఆ, మధ్యాహ్నం:** 12-00 **ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్,** 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/ం సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

HBO: ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, సాయంత్రం: 05-08 సూసైడ్ స్క్వాడ్, రాత్రి: 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

STAR MOVIES: ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB: ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

Z CINEMA: ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

పాడి పశువుల్లో ఈసుడు రోగం-నివారణ

బ్రూసెల్లోసిస్ వ్యాధినే ఈసుడు రోగం లేక అకాల ప్రసవం అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకు కూడా వ్యాప్తి చెందే సాంక్రమిక వ్యాధి. 'బ్రూసెల్లా' అను బాక్టీరియా తక్కువ వాతావరణ ఉష్ణోగ్రత మరియు అపరిశుభ్రమైన పరిస్థితులలో వృద్ధి చెంది ఈ బ్రూసెల్లోసిస్ వ్యాధిని కలిగిస్తుంది. ఈ వ్యాధి పాడి పశువులు, గొర్రెలు, మేకలు పందులలో కూడా సంక్రమించడం ద్వారా పాడి పరిశ్రమ, మాంస పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయి. మనుషులకు సంబంధించినంత వరకు బ్రూసిల్లోసిస్ వ్యాధి ముఖ్యంగా జంతువులతో వృత్తిపరమైన సంబంధాలు కలిగిన పశువైద్యులు, పశువైద్య సిబ్బంది, జీవాల పెంపకందార్లు, పాడి రైతులు, మాంస పరీక్ష చేసేవారికి, పాలు మరియు మాంస పరిశ్రమలలో పని చేసే కార్మికులకు సంక్రమించే అవకాశం ఉంది. కనుక బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల తగిన అవగాహన కలిగి నివారణ చర్యలు పాటించాల్సిన అవసరం ఉంది.



వ్యాధి వ్యాప్తి చెందే విధానం: వ్యాధిగ్రస్తమైన పశువుల గర్భకోశం నుండి స్రవించే ద్రవాలు, చీము ద్వారా బాక్టీరియా ఇతర పశువులకు, మనుషులకు వ్యాప్తి చెందుతుంది. బ్యాక్టీరియాతో కలుషితమైన మేత మేయడం, నీరు త్రాగడం వలన, వ్యాధిగ్రస్తమైన మగ పశువు వీర్యాన్ని గర్భధారణకు వినియోగించటం వలన కూడా పశువులు వ్యాధిగ్రస్తమవుతాయి. ఇలా వ్యాధిగ్రస్తమైన పశువుల పాలు, వెన్న, మాంసం ఉత్పత్తుల వినియోగం వలన మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధి బారిన పడతారు.

వ్యాధి లక్షణాలు: చూడి పశువులు 5-9 నెలల చూడి దశల్లో ఈసుకు పోవడం జరుగుతుంది. మాయ వేయకపోవడం, గర్భాశయ సంభంధమైన వ్యాధులు కలగడం జరుగుతుంది. పశువు ఈసుకు పోయిన తర్వాత 10-13 రోజుల వరకు మానం నుండి దుర్వాసనతో కూడిన మట్టు (చిక్కటి ద్రవం) పడుతుంటుంది. పశువులు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో బాధపడతాయి. కీళ్ళవాపులు, నొప్పులు, మగ పశువుల్లో వృషణాల వాపు, వంధ్యత్వానికి గురి కావడం జరుగుతుంది.

★ మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురైనప్పుడు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో పాటు కీళ్ళ వాపులు, నొప్పులతో బాధపడతారు. రాత్రివేళ చెమటలు పట్టడం, దగ్గు, శ్వాస కష్టమవడం గమనించవచ్చు. పురుషులలో వృషణాల వాపు, వంధ్యత్వం సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధిగ్రస్త స్త్రీలలో గర్భస్రావం జరుగుతుంది.

నివారణ చర్యలు: 4 నుండి 8 నెలల వయస్సు గల గేదె దూడలన్నింటికీ 'బ్రూసెల్లా' వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. పశువుల పాకలను ముఖ్యంగా చూడి పశువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధిగ్రస్త పశువును గుర్తించిన వెంటనే మంద నుండి వేరు చేసి పశువైద్యుని సంప్రదించి చికిత్స చేయించాలి. వ్యాధి నయం కాక కోలుకోని పశువులను శాశ్వతంగా మంద నుండి తొలగించాలి. పశువు ఈసుకుని పోయినప్పుడు దాని పిండాన్ని కాల్చివేయాలి. బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురి కాకుండా మనుషులకు టీకాలు లేవు. కనుక పశువులలో వ్యాధినివారణ తోనే మనుషులలో వ్యాధిని అరికట్టవచ్చు.

– **కె.బాలబ్రహ్మం,** పశువైద్యులు, చిట్టేడు, నెల్లూరు జిల్లా.

వరి పంటకు జీవన ఎరువులు

జీవన ఎరువులు అనగా భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. వీటి వాడకం ద్వారా నేలలో సూక్ష్మజీవుల స్థాయి పెంచుకొని, ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చు.

నత్రజనిని స్థిరికరించే జీవన ఎరువు అజోస్పైరిల్లమ్: ఈ మధ్యకాలంలో దీని ప్రాముఖ్యత అధికంగా గుర్తించటం జరిగింది. ఈ బాక్టీరియా మొక్క వేర్ల చుట్టూ పెరుగుతూ అవకాశమున్న చోట మొక్కల వేళ్ల లోనికి చొరబడి జీవించటం వలన స్థిరికరించబడిన నత్రజని మొక్కకు నేరుగా అందుతుంది.

★ 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్‌ను 80-100 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి ఒక ఎకరం పొలంలో విత్తనం క్రింద పడేలా వేసుకోవాలి. నాట్లు వేసే సమయంలో 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్ కలిపిన ద్రావణంలో వరి నారును ముంచి నాటుకోవచ్చు. ఎకరాకు 250 నుండి 500 మి.లీ. ద్రవ రూప జీవన ఎరువును 10 కిలోల పశువుల ఎరువుతో కలిపి దమ్ము సమయంలో పొలంలో వేసుకోవాలి.

– **కిళ్లి లక్ష్మణ్,** ఏరువాక కేంద్రం, విజయనగరం